జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 94 | హైదరాబాద్, జనవరి 25 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# ప్రధాని మోడీకి సీఎం కేసీఆర్ లేఖ..



ఢిల్లీ : ప్రధాని మోడీకి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ లేఖ రాశారు. ఐఏఎస్‌ల నిబంధనల సవరణపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు సీఎం కేసీఆర్ కేంద్ర ప్రతిపాదిత సవరణలు రాష్ట్రాల హక్కులను హరిస్తాయన్నాయని అభిప్రాయ పడ్డారు. నిబంధనల సవరణలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపాదిత సవరణలు రాజ్యాంగ, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం ఉన్నాయని ఆందోలన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సవరణలను తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రాష్ట్రాల అనుమతి లేకుండా అధికారులు కేంద్ర సర్వీసులకు తీసుకోవడం ఏకపక్ష నిర్ణయమన్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి కూడా విరుద్ధమన్నారు. ఇది రాష్ట్రాల్లో పనిచేసే అధికారులపై కేంద్రం పరోక్షంగా నియంత్రించే ఎత్తుగడ.. ఈ రాష్ట్ర ప్రభుత్వాల పనితీరులో జోక్యం చేసు కోవడమే అని అన్నారు. ఇదిలావుంటే.. తెలంగాణ కంటే ముందే పశ్చిమ బెంగాల్, రాజస్తాన్, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, కేరళ, తమిళనాడు సహా పలు బీజేపీయేతర పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ విషయమై ప్రధానికి లేఖ రాయడం గమనార్హం. ఈ విషయమై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేంద్రానికి రెండు లేఖలు రాశారు. ఆమె తన రెండవ లేఖలో, "సవరించబడిన సవరణ ప్రతిపాదన మునుపటి కంటే చాలా కఠినమైనదని నేను భావిస్తున్నాను. వాస్తవానికి ఇది మన గొప్ప సమాఖ్య రాజకీయాల పునాదికి.. భారత రాజ్యాంగ ప్రణాళిక ప్రాథమిక నిర్మాణానికి విరుద్ధమని నేను భావిస్తున్నాను. అంటూ పేర్కొన్నారు.

ఒకే రాష్ట్రాలలో ఉంచలేం.. : కేంద్రం

అదే సమయంలో, ఈ నిబంధనలో మార్పుకు సంబంధించి ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారులను ఎల్లప్పుడూ రాష్ట్రాలలో ఉంచలేమని కేంద్రం స్పష్టం చేసింది. ఎందుకంటే ఇది వారి సర్వీస్, అధికారులు రెండింటికీ సరైనది కాదు. కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడం వల్ల రాష్ట్రాలలో పనిచేసి, కేంద్రానికి తిరిగి వచ్చిన తర్వాత అధికారుల వ్యక్తిగత అభివృద్ధికి ఒక ప్రత్యేక విధానం లభిస్తుందని పేర్కొంది కేంద్రం.

## జనవరి 26న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నిర్వహించనున్న

# మాక్ అసెంబ్లీ కి సర్వం సిద్ధం



విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి) : బహుజనులకు రాజ్యాధికారం సాధించే దిశగా నిర్విరామంగా కృషి చేస్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నిర్వహిస్తున్న రెండవ మాక్ అసెంబ్లీ విజయవాడ బసవపున్నయ్య భవన్ లో జనవరి 26 న జరుపుటకు సర్వం సిద్ధం చేశారు. బహుజనులు శాసన సభలలో నాయకులైతే బహుజనాభివృద్ధికి ఎలా తోడ్పడుతారో కంటికి కట్టినట్లు చూపించడానికి ఈ మాక్ అసెంబ్లీ తోడ్పడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవేశపెట్టాల్సిన బిల్లుల గురించి చర్చించేందుకు మాక్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి గా,మంత్రివర్గంగా ,ప్రతిపక్షాలుగా పాత్రలు నిర్వర్తించనున్న బహుజన నాయకులు రెండు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మొదటి రోజు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలు బిల్లులపై చర్చించారు. మాక్ అసెంబ్లీలో పాల్గొనే ప్రతీ ఒక్క సభ్యునికి మాక్ అసెంబ్ల కిట్ ను అందజేసే భాగంగా గా సోమవారం మాక్ అసెంబ్లీ కిట్ ను రిలీజ్ చేశారు. (మిగతా 2లో..)

## కేసీఆర్‌కు కిషన్‌రెడ్డి లేఖ

హైదరాబాద్: సీఎం కేసీఆర్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ రాశారు. తెలంగాణలో అమలవుతున్న రైల్వే ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం లేనందువల్లే ఆలస్యం అవుతుందని కిషన్‌రెడ్డి లేఖలో ప్రస్తావించారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని విమర్శించారు. టీఆర్ఎస్ నేతల ఆరోపణలు అవాస్తవమని కొట్టిపారేశారు. 2014-15లో 250 కోట్లు ఉన్న బడ్జెట్.. 2021-22లో 2,420 కోట్లకు చేరిందని కిషన్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు దేశానికి స్ఫూర్తి దాయకం: కేటీఆర్



హైదరాబాద్: వ్యూహం ప్రకారం ప్రజల కనీస అవసరాలు తీర్చడానికే సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం మంత్రి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పర్యటించారు. జలమండలి చేపట్టిన ఓఆర్ఆర్ ఫేజ్-2 ప్రాజెక్టుకు కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు దేశానికి స్ఫూర్తి దాయకమన్నారు. తెలంగాణలో ఈ రోజు అమలు అవుతున్న పథకాలు.. దేశంలో రేపు అమలు అవుతున్నాయన్నారు. మంచినీటి సరఫరా, రైతు బంధు పథకాలు కేంద్రం అమలు చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 24 గంటల కరెంట్ సరఫరా అవుతుందన్నారు. కొండపోచంపల్లి నుంచి గండి పేటకు మంచినీటి సరఫరాకు సీఎం కేసీఆర్ ఆలోచన చేశారని, తెలంగాణ ఏర్పాటు కాగానే రూ. 2 వేల కోట్లతో డ్రింకింగ్ వాటర్ స్కీమ్ తీసుకున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. (మిగతా 2లో..)

# పోలవరం సవరించిన అంచనాలపై అవగాహనకు వచ్చాం: కేంద్రం



న్యూఢిల్లీ, : పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలను ఆమోదించే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహనకు వచ్చాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డి తెలిపారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శుల కమిటీతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలో శుభ సమాచారం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధాని కార్యాలయ అధికారులతో పాటు ఆర్థిక, జలశక్తి, ఉక్కు, విమానయాన, మైనింగ్ శాఖల కార్యదర్శులు పాల్గొనగా, విజయసాయి రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధుల బృందంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ సహా మరికొందరు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇటీవల ప్రధాన మంత్రిని కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి (మిగతా 2లో..)

# మహేష్ బ్యాంక్ సర్వర్ హ్యాక్..

## రూ. 12 కోట్లు హాంఫట్




హైదరాబాద్: మహేష్ బ్యాంక్ సర్వర్ హ్యాక్ అయింది. రూ.12 కోట్లు మాయం అయ్యాయి. మహేష్ బ్యాంక్ మెయిన్ సర్వర్?ను సైబర్ కేటుగాళ్ళు హ్యాక్ చేసిన వెంటనే ఆ 12 కోట్లను 100 వేరు వేరు బ్యాంక్ అకౌంట్లకు ట్రాన్స్ఫర్ చేశారు. దీంతో మహేష్ బ్యాంక్ యాజమాన్యం.. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. బ్యాంకుల్లోని డబ్బులు మాయం చేయడంతో పాటు అమాయక ప్రజలను కూడా మోస్తున్నారు. తమకు లోన్ వచ్చిందని, కొంత ఎమౌంట్ జమ చేస్తే పూర్తి డబ్బులు తీసుకోవచ్చని ప్రజలకు ఫోన్ కాల్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. పోలీసులు ఎన్ని సూచనలు చేసిన ప్రజలు మాత్రం మోసపోతూనే ఉన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన హైదరాబాద్ నగర వాసులు సైబరాబాద్ క్రైమ్ పోలీసులను ఆశ్రయిస్తున్నారు. కానీ పరిష్కారాలు మాత్రం కావటంలేదు. సైబర్ మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే చాకచక్యంగా బయటపడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. (మిగతా 2లో..)

## హైదరాబాద్‌లో బాలిక అమ్మకం..

### 9 మంది అరెస్ట్

హైదరాబాద్: బాలికల దినోత్సవం రోజే దారుణ సంఘటన చోటు చేసుకుంది. బాలాపూర్‌లో బాలికను కుటుంబసభ్యులు అమ్మేశారు. 14 ఏళ్ల అమ్మాయిని అమ్మకానికి పెట్టారు. బాలికను ముంబైకి చెందిన ఓ వ్యక్తికి అమ్మేందుకు కుటుంబసభ్యుల యత్నించారు. బాలికను విక్రయించేందుకు రూ.5 లక్షలు డిమాండ్ చేశారు. రూ.3లక్షలు ఇచ్చి బాలికను తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. సమాచారం అందడంతో రాచకొండ పోలీసులు బాలికను రక్షించారు. ముంబైకి చెందిన సయ్యద్ అల్తాఫ్‌తో పాటు మరో 8 మందిని అరెస్ట్ చేశారు.




# 8, 9, 10 తరగతి విద్యార్థులకు డిజిటల్ క్లాసులు..



హైదరాబాద్: విద్యార్థులకు ఆన్‌లైన్, డిజిటల్ తరగతులను ప్రభుత్వం ప్రారంభించింది. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఆన్‌లైన్‌లో పాఠాలు షురూ అయ్యాయి. మొన్నటి వరకు విద్యార్థులు ప్రత్యక్ష తరగతులకు హాజరైన విద్యార్థులు కరోనా నేపథ్యంలో ఇక నుంచి టీవి పాఠాలు విననున్నారు. ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రంలో 26,065 వరకు ఉన్నాయి. ఇందులో మొత్తం విద్యార్థులు సుమారు 20 లక్షల మంది వరకు చదువుతున్నారు. ఇందులో 8, 9, 10 తరగతులు చదివే విద్యార్థులు సుమారు 6లక్షల మంది వరకు ఉంటారు. అయితే వీరందరూ దూరదర్శన్ టీశాట్ ఛానళ్ల ద్వారా పాఠాలు విననున్నారు. విద్యార్థులు ఇంట్లో ఉంటూనే స్మార్ట్ ఫోన్, టీవీల ద్వారా పాఠాలు వినడం, చూడటం ద్వారా నేర్చుకోవలసి ఉ ంటుంది. అయితే టీవీలు, నెట్ సౌకర్యం, స్మార్ట్ ఫోన్లు లేని విద్యార్థుల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే దానిపై అధికారుల నుంచి స్పష్టత కరువైంది.

కరోనా, ఒమిక్రాన్ నేపథ్యంలో ఈనెల 8 నుంచి 16 వరకు పాఠశాలలకు ప్రభుత్వం సెలవులను ప్రకటించింది. 17న పున:ప్రారంభం కావాల్సిన స్కూళ్లకు మళ్లి సెలవులను పొడిగిస్తూ ఈనెల 30వరకు సెలవులను ఇచ్చింది. అయితే విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ క్లాసులను స్టార్ట్ చేసేందుకు తాజా నిర్ణయం తీసుకుంది. అయితే గ్రామీణ ప్రాంత విద్యార్థుల కంటే పట్టణ ప్రాంతంలో ఉండే విద్యార్థులకు కాస్త వసతులు (మిగతా 2లో..)

## బాలికలు అన్ని రంగాల్లో ఎదగాలి...



బీరుపూర్, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన బాలికల దినోత్సవం సందర్భంగా నాయకులు మహిళలు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ఎదగాలని బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు జరుగాకుండ ఉండాలంటే ప్రతి బాలిక తప్పకుండ చదువుకోవాలని విద్య వైద్యం రాజకీయం సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండి మహిళలను చైతన్య పరచినప్పుడే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారని అన్నారు. అనంతరం సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పారమేష్ నూతన దంపతులకు మ్యారేజ్ సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ మసర్తి రమేష్ ఎంపిడివో మల్లారెడ్డి కార్యదర్శి సతీష్ కరోభార్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం సవరించిన అంచనాలపై అవగాహనకు వచ్చాం: కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్ జగన్మోహన్ రెడ్డి, చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న అనేకాంశాలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో ప్రధాని అపరిష్కృతంగా ఉన్న అంశాల పరిష్కారం కోసం కార్యదర్శులతో కమిటీని ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించాల్సిందిగా ఆదేశించారు. ప్రధాని ఆదేశాల మేరకు సోమవారం ఢిల్లీలోని నార్త్‌బ్లాక్ ఆర్థిక శాఖ కార్యాలయంలో భేటీ జరిగింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రధానంగా 7 అంశాలను ప్రస్తావించినట్టు తెలిసింది. బడ్జెట్ సమావేశాలకు సిద్ధపడుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు రెండున్నర గంటల సమయాన్ని వెచ్చించి అన్ని అంశాలపై కూలంకశంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలను ఆమోదించాలని ఏపీ ప్రభుత్వ ప్రతినిధి బృందం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. పరిహారం, పునరావాసంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం పంపించిన సవరించిన అంచనాలను జలశక్తి శాఖ ఆమోదించినప్పటికీ, కేంద్ర ఆర్థిక శాఖ నుంచి చాలాకాలంగా ఎలాంటి కదలిక లేదు. ప్రధానితో జరిగిన సమావేశంలోనూ సీఎం జగన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. రాష్ట్ర విభజన సమయంలో ఏర్పడ్డ రెవెన్యూ లోటు సైతం కేంద్రం పూర్తిగా భర్తీ చేయలేదు. కాగ్ లెక్కించిన మేరకు రెవెన్యూ లోటును పూర్తిగా భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుండగా, కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం రెవెన్యూ లోటు అంచనా మరోవిధంగా ఉండడంతో ఈ అంశం చాలాకాలంగా అపరిష్కృతంగా ఉండిపోయింది. దీనిపై అధికారులు లోతుగా చర్చించినట్టు తెలిసింది.

## కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు దేశానికి స్ఫూర్తి దాయకం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ అంటే... జీహెచ్‌ఎంసీ ఒక్కటే కాదని, లోపల ఉన్న 25 మున్సిపాలిటీలను హైదరాబాద్‌గా గుర్తించాలన్నారు. హైదరాబాద్ అన్ని నగరాల కంటే వేగంగా విస్తరిస్తోందని, ఢిల్లీ, చెన్నై, ముంబయి నగరాలు వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్నాయన్నారు. హైదరాబాద్ మహానగరంలో 2051 సంవత్సరం నాటికి అవసరమైన వసతుల కోసం ఆలోచన చేస్తున్నామని, రూ. 6వేల కోట్లతో మంచినీటి ప్రాజెక్టులు చేపట్టామని చెప్పారు. చెన్నై లాంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాళేశ్వరం ఇరిగేషన్ కోసం మాత్రమే కాకుండా.. మల్లన్నసాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ల ద్వారా నీటిని హైదరాబాద్ తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు.

## 8, 9, 10 తరగతి విద్యార్థులకు డిజిటల్ క్లాసులు..

(మొదటి పేజీ తరువాయి)

మెరుగ్గా ఉండే అవకాశం ఉంది.

గ్రామీణా ప్రాంతంలో ఉండే తల్లిదండ్రులకు స్మార్ట్‌ఫోన్ వినియోగించడం, డిజిటల్ విద్యావిధానంపై అవగాహన లేకపోవడంతో దాని ప్రభావం విద్యార్థుల చదువులపై పడనుంది. ఇదిలా ఉంటే చాలా వరకు ప్రైవేట్ స్కూళ్లు మాత్రం ఇప్పటికే ఆన్‌లైన్ క్లాసులను ప్రారంభించేశాయి. గతేడాది కూడా కరోనా తీవ్రత కారణంగా ప్రత్యక్ష బోధన లేకపోవడంతో ఆన్‌లైన్ విద్యను సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభించారు. అయితే అప్పుడు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యా యుల నుంచి నిర్ణీత ఫార్మాట్‌లో ఆన్‌లైన్ క్లాసులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం అప్పట్లో సేకరించింది. కానీ ప్రస్తుతం ఆ వివరాలను సేకరించలేదని తెలుస్తోంది. టీశాట్ ద్వారా పాఠాలను ఎంతమంది చూస్తారనే దానిపై ఎలాంటి అంచనాల్లేవు. మరోవైపు కేబుల్ కనెక్షన్లు ఉన్నప్పటికీ నిర్దేశించిన సమయాల్లో చూసి అవగాహన చేసుకునే దానిపైనా స్పష్టత లేదు. గతంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్లాసులను నిర్వహించేవారు.

ఒక్కో క్లాసు సమయం గరిష్టంగా అరగంట వరకు నిర్వహించేవారు. కానీ ప్రస్తుతం క్లాసుల నిర్వహణపై పాఠశాల విద్యాశాఖ అధికారులు షెడ్యూల్‌ను మాత్రం విడుదల చేయలేదు. ప్రస్తుతం ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఆన్‌లైన్ బోధనను కొనసాగించనున్నట్లు ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. ఈ రోజు నుంచి హైస్కూల్ విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు ప్రారంభం కానున్న నేపథ్యంలో విధులకు సిబ్బంది హాజరు కానున్నారు. అయితే 50 శాతం టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది రొటేషన్ పద్ధతిలో బడులకు హాజరు కావాలని శనివారం అధికారులు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. విద్యార్థులందరూ క్లాసులను ఉపయోగించుకునేలా చూసే బాధ్యత టీచర్లపైనే అధికారులు ఉంచినట్లు తెలిసింది. టీవీలు, ఫోన్లు లేని వారికి గ్రామాల్లోని కమ్యూనిటీ, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో డిజిటల్ క్లాసులకు ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది

## జనవరి 26న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నిర్వహించనున్న

# రెండవ మాక్ అసెంబ్లీ కి సర్వం సిద్ధం



(మొదటి పేజీ తరువాయి)

వారిలో ముఖ్యమంత్రి, ,గవర్నర్ ,ప్రతిపక్ష నాయకుడు గా బాధ్యతలు నిర్వహించనున్న నాయకులకు కిట్ ను PARS నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు సీతా మహాలక్ష్మి పార్ సిడబ్ల్యాసి మెంబర్, దాసరి కేశవ రావు పార్స్ సభ్యులు మరియు బీసీ నాయకులు ,నమ్మి అప్పారావు పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ జి మురళీకృష్ణ పార్స్ కోఆర్డినేటర్ ఆంధ్ర ప్రదేశ్, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ట్రెజరర్ గురజాల శ్రీనివాసరావు, పార్స్ సభ్యురాలు గురజాల రమాదేవి , ఏ నారాయణ రావు, పార్స్ వైస్ ప్రెసిడెంట్, షేక్ సమీరా పార్స్ మహిళా విభాగం కన్వీనర్, ప్రతాప్ కుమార్ , పార్స్ సభ్యులు గుంటుపల్లి ఉ మామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## 2022-23 ఆర్థిక సంవత్సరం మున్సిపల్ బడ్జెట్ పై సమిక్ష



మంచిర్యాల బ్యూరో, జనవరి 24, ప్రజాపాలన : నూతన పురపాలక చట్టంకు లోబడి తయారుచేసే బడ్జెట్ ప్రతిపాదనలలో హరిత హారంలో వెనుకబడినప్రాంతాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్ లో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో 2022-23 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రతిపాదనలు, అంతర్గత కూరగాయలు, మాంసపు విక్రయాల మార్కెట్లు, పల్లె, పట్టణ ప్రగతి అభివృద్ధి కార్యక్రమాలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి 2022-23 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పురపాలక పరిధిలో పన్నులు వసూలు చేయడంలో అధికారుల పనితీరు అభినందనీయమని, అదే తరహాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పని చేయాలని తెలిపారు. ఆక్రమిత కట్టడాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. టి. ఎస్. బి-పాస్ ద్వారా నూతన కట్టడాలకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా అక్రమ కట్టడాల కు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బడ్జెట్ ప్రతిపాదనలలో హరితహారం కార్యక్రమం లో జిల్లాలో వెనుకబడి ఉన్న ప్రాంతాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పురపాలక అభివృద్ధి లో సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజం: డిపిఆర్ఓ కృష్ణమూర్తి



ఆసిఫాబాద్ , జనవరి 24 , ప్రజాపాలన, ప్రతినిధి : డీపీఆర్ఓ కార్యాలయంలో పనిచేసిన టి నరేష్ వృత్తి పరంగా చేసిన సేవలు అభినందనీయమని డిపిఆర్ఓ కృష్ణమూర్తి, టియుడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ లు అన్నారు. నిర్మల్ జిల్లా కు బదిలీపై వెళుతున్న నరేష్ కు స్థానిక డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది, టీయూడబ్ల్యూజే (ఐజేయూ%శ్రీ% ఆధ్వర్యంలో సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగస్తులకు బదిలీలు సహజమేనని అన్నారు. వృత్తిపరంగా సేవలు అందిస్తూ నరేష్ అందరి మన్ననలు పొందాడని కొనియాడారు. మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం నరేష్కు పూలమాల వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, జిల్లా కోశాధికారి అడప సతీష్, పాత్రికేయులు వారణాసి శ్రీనివాస్ రావు, జానకిరామ్,అబ్దుల్ హన్నాన్, నితీష్, మిలిన్, సోజర్, కార్యాలయ సిబ్బంది వసంత్, వెంకటేష్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ప్రతి ఒక్కరూ కరోనా నిబంధనలు పాటించాలి: సర్పంచ్ ఉమ్మినేని బాబు

బోనకల్, జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో వ్యాక్సినేషన్ ప్రక్రియ గ్రామ పంచాయతీ నందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమ్మినేని బాబు మాట్లాడుతూ అందరు తప్పనిసరిగా రెండు డోసులు వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు. కరోనా విజ్రుంభిస్తున్న కారణంగా అందరు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి కామిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ గ్రామంలో వైద్య సిబ్బంది వచ్చి ఫీవర్ సర్వే చేస్తున్నారని, వాళ్ళకి అందరు సహకరించాలని అన్నారు. ఎవరికైనా జలుబు, దగ్గు, జ్వరం లాంటి లక్షణాలు ఉంటే కరోనా కిట్ ఇవ్వబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది,ఏ యన్ యం, ఆశా వర్కర్లు , అంగన్వాడీ టీచర్లు తదితరులుపాల్గొన్నారు.

## ఆళ్ళపాడు గ్రామంలో ముమ్మరంగా జ్వర సర్వే కార్యక్రమం

బోనకల్, జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో సర్పంచ్ మర్రి తిరుపతి రావు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి జ్వరసర్వే కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ కరోనా జాగ్రత్తలు పాటించాలని, విధిగా మాస్కులు ధరించాలని, గ్రామంలో ప్రజలు గుంపులు గుంపులుగా నిలబడ్డ రాదని, ఇళ్లలో ఎవరికైనా దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలు ఉన్నచో వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి కరోనా టెస్ట్ చేయించుకోవాలని, గ్రామంలో ఎవరి ఇళ్లలో వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామ ప్రజలకు తెలియజేశారు. ప్రజలు ఎవరు కరోనా పట్ల ఆందోళన చెంద వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరశురాం, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్త రత్నకుమారి, వీఆర్ఏ రాజేష్ పంచాయతీ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ఇండియా ఛాలెంజ్ స్వీకరించిన నటి కనకదుర్గమ్మ



హైదరాబాద్: రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ఇండియా ఛాలెంజ్ లో భాగంగా గృహాలక్ష్మి సీరియల్ నటి పూజితరెడ్డి విసిరిన ఛాలెంజ్ స్వీకరించి నటి కనకదుర్గమ్మ జూబ్లీహిల్స్ జీహెచ్ఎంసీ పార్క్ లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతిని పరిరక్షించాలని, వీలైనన్ని మొక్కలు నాటాలని కోరారు. మొక్కల వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఎంపీ సంతోష్ కుమార్ ప్రారంభించిన ఈ ఛాలెంజ్ లో పాల్గొని మొక్కలు నాటడం సంతోషంగా ఉందని కనకదుర్గమ్మ అన్నారు. అనంతరం నటీమణులు రాగిణీ, నవీనారెడ్డి, నటుడు టార్జాన్ లకు కనకదుర్గమ్మ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ విసిరారు.

## పరిటాల రవీంద్రకు ఘన నివాళులర్పించిన మండల టిడిపినాయకులు



బోనకల్, జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రాయలసీమ ముద్దుబిడ్డ తెలుగుప్రజల ఆశా జ్యోతి మాజీమంత్రి వర్యులు స్వర్గీయ పరిటాల రవీంద్ర 17 వ వర్ధంతి సందర్భంగా మండల టిడిపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ రవింద్ర చిత్రపటానికి పులామాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవీంద్ర లాంటి నాయకుడు మరణం తెలుగుదేశం పార్టీ కి తీరని లోటని,కార్మికమంత్రిగా ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో సేవలు అందించి ప్రజలమన్నలు పొందారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బానోతు శివల నాయక్, చేబ్రోలు జనార్ధన్, రావూరి మంగయ్య, చిత్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు వ్యాక్సినేషన్ తీసుకోవాలి



వికారాబాద్ బ్యూరో 24 జనవరి ప్రజా పాలన : కరోనా మహమ్మారి నివారణే లక్ష్యంగా కృషి చేస్తున్నామని 15వ వార్డ్ కౌన్సిలర్ చిట్యాల అనంత్ రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని పదిహేనవ వార్డు కు సంబంధించిన సాకేత్ నగర్ లో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రభావతి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఫస్ట్ డోస్ తీసుకున్నవారు సెకండ్ డోస్, సెకండ్ తీసుకున్నవారు బూస్టర్ డోస్ తీసుకోవాలని సూచించారు. కోవిడ్ 19 వ్యాక్సినేషన్ తప్పనిసరిగా తీసుకొని తమ కుటుంబ సభ్యులను రక్షించుకోవాలని హితవు పలికారు. 15 వ వార్డు ప్రజలందరూ ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే నా ధ్యేయమని గుర్తు చేశారు. ఏఎన్ఎం సభ్యులు ఇంటింటికి తిరిగి వ్యాక్సినేషన్ తీసుకున్న వారి వివరాలు జ్వరం దగ్గు జలుబు వచ్చిన వారి వివరాలు సేకరించాలని పేర్కొన్నారు.

Jaibheem

**బహుజనులకు ఆహ్వానం**

బహుజన రాజ్యాధికారం ఏర్పాటు చేయడం కొరకు అసెంబ్లీ ,మండల కమిటీలు ఏర్పాటు చేస్తుంది .

Sivabhagyarao bahujan IRS vrs

నేషనల్ కన్వీనర్

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

Jaipuley JaiBahujan Jai Bharat



# జై భీం

పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితిఈ దిగువ తెలిపిన అనుబంధ సంఘాలను ఏర్పాటు చేస్తుంది.

1 అభ్యుదయవాదులు సంఘం
2స్త్రీల సంఘం
3యువజన సంఘం
4 రిటైర్డ్ ఉద్యోగుల సంఘం
5 ఎన్జీవోల సంఘం
6కార్మికుల సంఘం
7 డాక్టర్ సంఘం
8 లాయర్ల సంఘం
9 ఇంజనీర్ సంఘం
10.ఉద్యోగస్తుల సంఘం
11.రిటైర్డ్ టీచర్ సంఘం
12.ఆటో రిక్షా సంఘం సంఘం
13 లారీల సంఘం
14 కార్ల సంఘం
15భవన కార్మిక సంఘం
16 పూలే యువజన సంఘాలు
17 అంబేద్కర్ యువజన సంఘాలు
18 సావిత్రిబాయి సంఘాలు
19 బాడీ డోనర్స్ ఆర్గనైజేషన్స్
20 ఆర్టి ఐ యాక్టివిటీస్ సంఘాలు
21 సాంస్కృతిక సంఘాలు
22 కవులు రచయితల సంఘాలు
23.హ్యూమన్ రైట్స్ సంఘాలు
24 వ్యాపారవేత్తల సంఘాలు
25.NRI sangalu
26 సోషల్ మీడియా విభాగం 27.వ్యవసాయ దారుల విభాగం
28.వ్యవసాయ కూలీల విభాగం 29.ట్రాన్స్ జెండర్ విభాగము
30 ఫిజికల్లీ చాలెన్జ్ విభాగాలు
31.ఎక్స్ సర్వీస్ మెన్ విభాగము 32.బ్లడ్ డోనర్స్ విభాగం
33.సంచార జీవుల విభాగం

ఇంకా కొన్ని అనుబంధ సంఘాలను ఏర్పాటు చేయబడును.

**శివ భాగ్య రావు బహుజన**
**నేషనల్ కన్వీనర్**
**పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి**
**జై పూలే జై బహుజన జై భారత్**


# కంటికి రూపం ఇంటికి దీపం ఆడపిల్ల



వికారాబాద్ బ్యూరో 24 జనవరి ప్రజాపాలన : ఇంటిలో ఆడపిల్ల ఉంటే ఆదిలక్ష్మి తిరుగాడినట్లేనని పెద్దల మాట. ఆడపిల్ల ఉన్న ఇల్లు ధనధాన్యాలతో భోగ భాగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లుతుందని పలువురి ఉవాచ. సోమవారం బాలికల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికల ఆవశ్యకతను పలువురు బాధ్యతాయుతంగా వివరించారు. ఆడపిల్ల సృష్టికి మూల కర్తలుగా విరాజిల్లుతారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం వన్ 2008 నుంచి జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివరామ్ నగర్ కాలనీకి చెందిన 32 వ వార్డు కౌన్సిలర్ మల్లేపల్లి నవీన్ కుమార్ కూతురు సాక్షిత జన్మదినాన్ని పురస్కరించుకొని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల కౌన్సిలర్ కూతురు సాక్షితను ఎత్తుకొని ఆశీర్వదించారు. ఆడపిల్ల అంటే అలుసు కాదని ఆదిశక్తి రూపమని కొనియాడుతుంటారు. ఆడపిల్లల్లో సామాజిక అవగాహన పెంచి పీడన నుంచి విముక్తి కలిగించడమే లక్ష్యంగా జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటారు. విద్య వైద్య రాజకీయ రంగాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను సాధించుకోవాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు.

## బాలికల చిరునవ్వును చెరగనియొద్దు: సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్



బోనకల్ జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామంలో సర్పంచి కొమ్మినేని ఉ పేంద్ర ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆడపిల్ల నవ్వు ఓ పువ్వుల అందాన్ని ఇస్తుందని, ఆడపిల్ల నట్టింట్లో తిరుగుతుంటే ఆ ఇంట్లో మహాలక్ష్మి ఉన్నట్లేనని, అమ్మాయిలు అనురాగం పంపుతుంటే ఆప్యాయంగా ఉంటుందని వారు అన్నారు. బాలికలు చదువుల్లో, ఉద్యోగంలో ఇంటా బయట ప్రతీచోటా ప్రజ్ఞవనిలా రాణిస్తారని, అన్ని రంగాల్లో సత్తా చాటుతున్న ఆడపిల్లలకు ఇప్పటికీ ఆటంకాలు అవరోధాలు ఎదురవుతూనే ఉన్నాయని అని అన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను వంటింటికి పరిమితం చేయకుండా వారి ప్రోత్సాహకాలను గౌరవించి చదివించాలని, సమాజంలో బాలికలను గౌరవించి వారిని చదివించి ఉన్నత శిఖరాలకు పంపాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మండల ఎస్ టి సెల్ అధ్యక్షులు ముడావతు సైదా, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, అంగన్వాడీ టీచర్ ఉష, ఏఎన్ఎం కృష్ణవేణి మరియు గ్రామ పెద్దలు అమ్మ దీన్, నాగబూసి తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు భరోసా కల్పించడం మన అందరి లక్ష్యం కావాలి: చైల్డ్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ కే శ్రీనివాస్



బోనకల్ జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి: జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక శాంతి నిలయం నందు పిల్లల సమక్షంలో బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైల్డ్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు సమాజం ఆడపిల్లల పట్ల వివక్షతను విడనాడాలని వారికి అండగా ఉంటూ సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు. తప్పనిసరిగా బాలికలను చదివించాలని ప్రభుత్వం అందించే వివిధ రకాల ప్రోత్సాహకాలను పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, బాలికలు జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని వారు అన్నారు. మాధ్యమిక విద్య ప్రాముఖ్యత బాల్య వివాహాల నిర్మూలన బాలికలపై లైంగిక వేధింపులు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. బాలికల మనోగతాన్ని తల్లిదండ్రులు గౌరవించి మంచి తోడ్పాటును అందించాలని కోరారు. అనంతరం బాలికల చేతుల మీదగా కేక్ కట్ చేయించి చాక్లెట్లు మిఠాయిలు పంచి నారు. బాలికల సమస్యలు ఎదుర్కొంటే 24 గంటల్లో ఇప్పుడైనా 1098 కి కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం మెంబర్ అనూష, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ అల్పి, బిజిలి మరియు మార్త, జాన్ మేరీ, ప్రేమ, రోజ్లినా మరియు బాలికలు పాల్గొన్నారు.

## శరవేగంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్మాణ పనులు



పాలేరు జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్మాణ పనులను శరవేగంగా చేస్తున్న గ్రామ పెద్దలు ఎన్నో తరాల నుంచి తరతరాలు ఆకాంక్ష నేడు నెరవేరనున్న దని పలువురు ఆనందం వ్యక్తం చేశారు చెన్నారం గ్రామంలో ఇంతవరకు రామాలయం మరియు ఎదేవలయం లేక ధ్వజ స్తంభం లేక గ్రామం వెలవెలబోతున్న ని గ్రామ పెద్దలు పలువురు అన్నారు..ఈ దేవాలయ నిర్మాణం కొరకు ఎంతోమంది పెద్దలు ఎన్నికలకు కన్నరని పలువురు అన్నారు ఈ కార్యక్రమంలోచాగంటి మధుసూదన్ రావు, పుసులూరి భాస్కర్ రావు కందిబండ వీరయ్య, నల్లమల వెంకటేశ్వర రావు,గంజికుంట్ల వెంకన్న,చింతనిప్పు సైదులు,కిలారు వెంకటేశ్వర్లు,కొడటి శ్రీనివాసరావు, రచ్చా నర్సింహారావు,మంకెన బుచ్చయ్య, కందగట్ల వీరబాబు, డి.నగ బ్రహ్మాచారి, వీ.రామాచారి, తదితరులు పాల్గొన్నారు

## బాధ్యతలో ఉన్నప్పుడు ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలి..:ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు..



తల్లాడ, జనవరి 24 (ప్రజాపాలన న్యూస్): పదవులంటే బాధ్యతని, ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో విలువైన బాధ్యతను అప్పగించారని, ప్రజలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారితనంగా ఉండాలని ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు సూచించారు. సోమవారం తల్లాడలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ తాను గెలిచిన తొలిసారిగా సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలన్నారు. ప్రజాప్రతినిధులుగా అనేక పొరపాట్లు జరుగుతుంటాయని, వాటిని సరిదిద్దుకొని అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తల్లాడలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎంపీపీ కోరగా ఎమ్మెల్యే వెంకటవీరయ్య, మంత్రి పువ్వాడ అజయ్ సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. మిషన్ భగీరథ నీళ్లు సరిగా రాకపోవడంతో అధికారులను సున్నితంగా మందలించి ఎక్కడ ఏ సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్కరించాలన్నారు. సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అదేవిధంగా ఆబ్కారీ శాఖ అధికారులు కూడా పిల్లలకు, విద్యార్థులకు మద్యం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. తొలుత పలు శాఖల అధికారులు తమ నివేదికను చదువుతుండగా గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, ఎంపీటీసీలు దగ్గుల రఘుపతి రెడ్డి, రుద్రాక్ష బ్రహ్మ, ఆదూరి వెంకటేశ్వర్లు తదితరులు పలు ప్రశ్నలు అడుగగా వాటికి సమాధానాలు చెప్పారు. అనంతరం ఎమ్మెల్సీ ని అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, తల్లాడ, కుర్నవల్లి సొసైటీ చైర్మన్ లు రెడ్డం వీరరమ్మోహన్ రెడ్డి, ఐలూరు ప్రదీప్ రెడ్డి, ఎంపీడీవో రవీంద్రారెడ్డి, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాబోతోంది: బండిసంజయ్

రాజన్న సిరిసిల్ల: తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాబోతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. బీజేపీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన టీఆర్ఎస్ పార్టీ క్యాడర్?ను కాపాడుకునేందుకే కేసీఆర్ జిమ్మిక్కులు చేస్తున్నాడని చెప్పారు. 317 జీవోపై ఇప్పటికైనా కేసీఆర్ పునరాలోచించాలని సూచించారు. "స్పౌజ్ బదిలీలకు, మ్యూచువల్ బదిలీలకు అవకాశం ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఒక్క జీవో కూడా ఇవ్వలేదు. ఈ విషయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తాం. ముందస్తు ఎన్నికలకు పోతామని కేసీఆర్ చెబుతున్నారు.

# పేద ప్రజలకు అండగా నాటీ నుండి నేటి వరకు ఎర్రజెండా పేదల పక్షాన నిలబడుతుంది





ఇబ్రహీంపట్నం జనవరి 24ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ లో జరుగుతున్న రాష్ట్రం మూడో మహాసభ కార్యకర్తలను ఉద్దేశించి రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చినటువంటి సిపిఎం పార్టీ కార్యకర్తలు గత మూడు సంవత్సరాల నుంచి జరిగినటువంటి పార్టీ చేసినటువంటి పని విధానాల మీద ఎస్ వీరయ్య మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీ గా ప్రజలకు అనుసంధానంగా పని చేసినటువంటి విధివిధానాల గురించి కార్యకర్తలకు వివరిస్తూ ఎర్రజెండా వైపు అడుగులు వేసే విధంగా ఎర్రజెండా ముందుకు తీసుకెళ్లే తీరుపై కార్యకర్తలకు విశ్లేషణ అవగాహన కల్పించి రేపు రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీని బలోపేతం చేయడం కోసం ఎర్రజెండా ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రజా సమస్యలపై నిరంతరం పని చేయాలని ఎస్ వీరయ్య అన్నారు. ఈ రోజు రాష్ట్రంలో చూస్తుంటే టిఆర్ఎస్ పార్టీ విచ్చలవిడిగా వ్యవహరిస్తుందని రేపు రాబోయే రోజుల్లో మనుగడకోసం టిఆర్ఎస్ పార్టీఉ విల్లుఊరు తుందని అని ప్రయత్నిస్తుంది టిఆర్ఎస్ మెదలు వంచడానికి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ కార్యకర్తలు పని చేస్తున్నటువంటి కార్యకర్తలు నిర్దాక్షిణ్యంగా అరెస్టు చేస్తూనారు. టిఆర్ఎస్ పార్టీ ఇంతవరకు పేదలకు మూడెకరాల భూమి ఇస్తానని మాట మార్చి సంవత్సరాలు గడుస్తున్నా అందువలన ప్రభుత్వం తీరు కనిపిస్తుంది మరోపక్క బిజెపి రాష్ట్రంలో దేశంలో పెద్ద పార్టీగా ఉండాలనేది ఒక పక్క ప్రయత్నం చేస్తామన్నారు సిపిఎం పార్టీ నాడు నేడు వరకు ప్రజల మధ్య నిరంతరం పోరాటం చేస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూ ఎంతో మందికి కార్మికులకు కర్షకులకు మేధావులకు అవగాహన కల్పిస్తున్న సిపిఎం పార్టీ రేపు రాబోయే రోజుల్లో ఎర్ర జండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త అవగాహన కల్పిస్తూ కష్టజీవులకుఅండగా పోరాటాల బిడ్డగా మహాసభల స్ఫూర్తిని అందుకుని ప్రతి ఒక్క కార్యకర్త ను సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో మళ్ళీ తిరిగి ఎర్రజెండా ఎగిరే వేసే విధంగా కార్యకర్తలు సంసిద్ధులై పని చేయాలని ఎస్ వీరయ్య అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ. ఇబ్రహీంపట్నంలో ఎర్ర జెండా మళ్లీ పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేయాలని ప్రజా ఉద్యమాల వైపు ముందుకు వెళ్లాలని ప్రజల సమస్యల పైన నిరంతరం కృషి చేయాలని రైతాంగానికి న్యాయం చేసే విధంగా కృషి చేయాలని ఆయన కార్యకర్తలు సూచించారు పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని ఈరోజు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడటం కోసం సమస్యల పైన నిలబడి నిక్కచ్చిగా పోరాటం చేయడం కోసం ఈరోజు వరకు రేషన్ కార్డు పైన వృద్ధాప్య పింఛన్ పైన భూ సమస్యల పైన అనేక ఉద్యమాలను పోరాటం చేసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పేరు ఉన్నటువంటి ఈ గడ్డ పై విరోచిత మైన పోరాటం చేసినట్టువంటి మహా యోధులు వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది నడిపించిన యోధులు ఇబ్రహీంపట్నం గడ్డ పైన ఉన్నారని వారి ఆశయ సాధన కోసం అమరులైన స్ఫూర్తిని అందుకుని కామ్రేడ్ పాషా నరహరి ఆశయసాధనకోసం పోషమోని జంగయ్య రాగన్న అడివయ్య లాంటి స్ఫూర్తిని అందుకుని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం ప్రతి ఒక్కరు కార్యకర్త కంకణబద్ధులై పనిచేయాలని రేపు రాబోయే రోజుల్లో ఇబ్రహీంపట్నంలో ఎర్ర జెండా ఎగరేసి అసెంబ్లీని కైవసం చేసుకోవడానికి ముందుకు రావాలని ప్రతి ఒక్కరిని సూచించరు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 25, జనవరి 2022

## ఒక్క నిర్ణయంతో...

సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలి. సరైన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల జీవితాలే తలకిందులైపోతాయి. తెలివైన వాళ్లు కూడా తెలివితక్కువ నిర్ణయాలు తీసుకుని భారీ మూల్యం చెల్లించిన ఘటనలు చరిత్రలో ఉన్నాయి. మహా భారతంలో కీలకపాత్ర పోషించిన శకుని సాక్షాత్తూ గాంధారీ దేవి సోదరుడు. కౌరవులపై పగబట్టి ఉన్న శకుని కౌరవులకు అత్యంత ఆత్మీయుడిగా నటించాడు. తమ కారణంగా తండ్రినీ, సోదరులనూ పోగొట్టుకున్న శకుని మామను దుర్యోధనాదులు గుడ్డిగా నమ్మడం చిత్రమే! కోవర్ట్ ఆపరేషన్లతో కురు వంశాన్ని నాశనం చేయడమే లక్ష్యంగా తనకున్న మాయాద్యూత విద్యతో కౌరవుల మనసులు గెలుచుకున్నాడు శకుని. మొదట్లోనే శకుని మామను కూడా అంతమొందించి, శత్రుశేషం లేకుండా చేసుకుని ఉండాల్సింది. అలా చేయకపోవడం వల్ల కౌరవులు తమ నాశనాన్ని తామే కోరి తెచ్చుకున్నారు. కురుక్షేత్ర సంగ్రామం అనంతరం దుర్యోధనుడు ఓ మడుగులో దాగాడు. తనకున్న జల స్తంభన విద్య ద్వారా నీటి అడుగున ఉండగలిగాడు. అప్పుడు ధర్మరాజు అతణ్ణి పిలిచి 'సుయోధనా! నువ్వు ఒక్కడివి ఉన్నావు. మేం అధర్మ యుద్ధం చేయం. మా అయిదుగురిలో నువ్వు ఎవరితో యుద్ధం చేయాలనుకుంటున్నావో చెప్పు. అందులో నువ్వు గెలిస్తే ఈ యుద్ధంలో పాండవులు ఓడినట్లే' అన్నాడు. అలా బంగారం లాంటి అవకాశం అంది వస్తే దుర్యోధనుడు ఏం చేయాలి? నీతోనే నేను యుద్ధం చేస్తాను అని తెలివిగా సవాలు విసిరి ఉంటే, యుద్ధం చేయకుండానే దుర్యోధనుడు గెలిచి ఉండేవాడేమో! కనీసం నకుల, సహదేవుల్లో ఏ ఒక్కరితో యుద్ధానికి కాలు దువ్వినా గెలిచేవాడేమో అని కొందరి వాదన. కానీ అలా చేయకుండా భీముడితో యుద్ధానికి సై అన్నాడు. భీముడు యుద్ధ నిబంధనలకు విరుద్ధంగా సుయోధనుని తొడలు విరగకొట్టి, కురు రాజును అంతమొందించాడు. రామాయణంలోనూ అంతే. వాలిని సంహరించేందుకు రెండో సారి రాముణ్ణి వెంటబెట్టుకుని వెళ్లిన సుగ్రీవుడు తన అన్న వాలిని ఉద్దేశించి, దమ్ముంటే యుద్ధానికి రారా అని సవాల్ విసిరాడు. నిజానికి అంతకు ముందే సుగ్రీవుణ్ణి చావ చితక్కొట్టి పంపించాడు వాలి. ఆ దెబ్బలు తట్టుకోలేక సుగ్రీవుడు చిత్రకూట పర్వతానికి పారిపోయి తలదాచుకున్నాడు. అలా పారిపోయినవాడు మళ్లీ యుద్ధానికి కాలుదువ్వాడంటే వాడి వెనకాల ఏదో ఓ బలం ఉందనో, కుట్ర ఉందనో వాలి గుర్తించకపోవడం పెద్ద పొరపాటు. ఓ రాజ్యాధినేత అయి ఉండి, సరిపడా వేగులను కలిగి ఉండి, నిఘా విభాగాల నుండి సమాచారాన్ని రాబట్టుకోవలసిన వాలి... అవన్నీ పక్కన పెట్టి కేవలం ఆవేశంతోనూ, అహంకారంతోనూ దూసుకొచ్చేసి రాముడి బాణానికి నేలకొరిగాడు. కాస్త తెలివిగా ప్రవర్తించి ఉంటే సుగ్రీవుడి తెర వెనుక బలం గురించి తెలుసుకుని జాగ్రత్త పడే అవకాశం ఉండింది కూడా! సరియైన సమయంలో సరియైన నిర్ణయం తీసుకోలేకనే వాలి కథ అలా ముగిసింది. ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకుని జీవితాలు తలకిందులు చేసుకున్న వాళ్లు ఈ యుగం లోనూ ఉన్నారు. బ్యాంకులకు వేల కోట్లు ఎగనామం పెట్టి బ్రిటన్ పారిపోయి అక్కడ తలదాచుకున్న విజయ్ మాల్యా కథ అలాంటిదే! కింగ్‌ఫిషర్ బీరుతో కోట్ల ఆస్తులు గడించాడు. వ్యాపారంలో పాదరసం వంటి విజయ్ మాల్యా తన జీవితంలో ఒకే ఒక్క తప్పుడు నిర్ణయం తీసుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా విమానయాన రంగ పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉన్న తరుణంలో ఆ రంగంలో అడుగుపెట్టాడు. ఓ ప్రైవేటు విమానయాన కంపెనీని కొన్నాడు. అందుకోసం భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టాడు. ఆ నిర్ణయమే ఆయన వ్యాపార సామ్రాజ్యాన్ని చావుదెబ్బ తీసింది. హాయిగా చేతిలోని చల్లటి వ్యాపారం చేసుకుంటూ, కడుపు చల్లగా ఉంచుకోకుండా నష్టాల్లో ఉన్న రంగంలోకి ఎందుకొచ్చినట్లు అని మాల్యాను ఉద్దేశించి అంతా అనుకున్నారు. మాల్యా ఏదైనా అద్భుతం చేస్తాడని అనుకున్నారు. ఎలాంటి మ్యాజిక్కులూ జరగకుండానే దివాళా తీశాడు. చేసిన అప్పులు తీర్చలేక చేతులెత్తేసి, చివరకు ఓ చీకటి ముహూర్తాన బ్రిటన్ పారిపోవలసి వచ్చింది. విమాన యాన రంగం నుంచి అందరూ బయటకు వస్తోన్న సమయంలో మాల్యా ఆ రంగంలోకి రాకపోయి ఉంటే ఈ పాటికి మన దేశంలోనే బ్యాంకులకు లక్షల కోట్లు అప్పు పెంచుకుని దర్జాగా ఉండేవాడేమో! మన రాష్ట్రానికే చెందిన సత్యం రామలింగరాజు కూడా అంతే కదా! ఆయన ఐటీ రంగంలో అద్భుతమైన విజయాలు సాధించాడు. దాంతో తృప్తి పడి ఉంటే సరిపోయేది. కానీ అలా చేయ లేదు. లేని లాభాలను కాగితాలపై చూపించి, ఆ లాభాలకు అనుగుణంగా అనవసరంగా పన్నులు కట్టి, ప్రపంచం కళ్లు కప్పాలనుకున్నాడు. చివరకు భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. ఓ అబద్ధాన్ని ఎక్కువ కాలం కాపాడలేక దొరికిపోవలసి వచ్చింది. ప్రపంచ చరిత్రలోనూ ఇలాంటి ఘటనలు చాలానే ఉన్నాయి. కోల్డ్ వార్ ముసుగులో అమెరికా – సోవియట్ యూనియన్‌ల మధ్య జరిగిన పోరాటంలోనూ ఇలాంటి తప్పుడు నిర్ణయాలు రెండు దేశాలనూ దెబ్బతీశాయి. వియత్నాం వార్‌లో చావు దెబ్బతిన్న అమెరికా... అఫ్ఘాన్ వార్‌లో సోవియట్ యూనియన్‌ను ముగ్గులోకి దింపి ప్రతీకారం తీర్చుకుంది. సోవియట్ పాలకులు తీసుకున్న తెలివితక్కువ నిర్ణయమే సోవియట్ పతనానికి దారి తీసింది. అందుకే... సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని పెద్దలు చెప్పేది. దాన్ని ఆచరించగలిగిన వారు ప్రశాంతంగా ఉంటారు. లేని వాళ్లు పతనాన్ని కోరి కొనితెచ్చుకుంటారు. తస్మాత్ జాగ్రత్త!

# వ్యూహాలతో ఉక్కిరి బిక్కిరి



గతంలో ములాయం సింగ్ సోదరుడైన శివలాల్ యాదవ్ అఖిలేష్‌తో విభేదించి వేరే పార్టీ పెట్టుకోవడం కూడా ఓట్ల చీలిక పెంచింది. ఇప్పుడు కూడా ములాయం చిన్న కోడలు అపర్ణా యాదవ్ వంటి వారిని బిజెపిలో చేర్చుకుని చాలా ప్రచారం చేస్తున్నా వారి రాజకీయ పునాది నామమాత్రం. యోగి నిరంకుశ పాలనపై వ్యతిరేకత కారణంగా ఈసారి బిజెపి ఓటమి ఖాయమనే భావన బలంగా వున్నా అది ఓట్ల లోకి మారుతుందా, ప్రతిపక్షాల మధ్య చీలిక, కుల మత పొందికల ప్రభావం ఎలా వుంటుందో చూడవలసిందే. భారత రాజకీయాలలో ఉత్తరప్రదేశ్ ది ఎప్పుడూ ప్రత్యేక స్థానం మాత్రమే గాక సింహభాగం కూడా. ఢిల్లీ మార్గం లక్నో ద్వారానే వెళ్తుందని రాజకీయ వర్గాల్లో నానుడి. కేంద్రంలో వున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తీసుకున్నా బిజెపికి వచ్చిన 302 స్థానాల్లో 62 అంటే అయిదోవంతు అక్కడే వచ్చాయి. మోడీ యు.పి లోని వారణాసి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిజెపి హిందుత్వ వ్యూహానికి కేంద్ర బిందువు అయోధ్య, వారణాసి, మథుర అక్కడే వున్నాయి. రేపు మోడీ మరోసారి ప్రధాని కావడమనేది యు.పి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విజయం పైనే ఆధారపడి వుంటుందని హెూంమంత్రి అమిత్‌షా సూటిగానే ప్రకటించారు. అది ఇబ్బందికరమని తర్వాత అలాంటి మాటలు రాకుండా జాగ్రత్త పడుతున్నారు. 2014లో అమిత్‌షా స్వయంగా యు.పి బాధ్యత తీసుకుని అక్కడే మకాం వేశారని ఇక్కడ గుర్తు చేయాలి. ఇప్పుడూ మోడీ, అమిత్‌షాలు వారంలో రెండు సార్లు కూడా పర్యటిస్తున్నారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. రకరకాల సర్వేలు బిజెపి కి అనుకూలంగా వున్నట్టు వచ్చినా సమాజ్‌వాది పార్టీనే గెలుస్తుందని ఆత్మసాక్షితో సహా పలు సర్వేలు చెబుతున్నాయి. తాజాగా ఇండియా టుడే, సీ ఓటర్ కలసి చేసిన సర్వే దేశంలో మోడీకి ఎదురు లేదని బిజెపి మరోసారి కేంద్రంలో వచ్చేస్తుందని ప్రకటించింది. తమాషా ఏమంటే యు.పి లో యోగి విజయం మోడీకి ముఖ్యమని ఒక పల్లవి, కేంద్రంలో మోడీ వస్తారు గనక యు.పి లో యోగి ని ఎన్నుకోవాలని మరో పల్లవి బిజెపి ద్వంద్వ వ్యూహంగా వుంది.

### మంత్రుల నిష్క్రమణ, ఎస్.పి లో చేరిక

బయిట ఎంత హంగామా చేసినా అంతర్గతంగా బిజెపిలో, యోగి ప్రభుత్వంలో ఆ విశ్వాసం లేదు. ఏకంగా ముగ్గురు మంత్రులు, దాదాపు పదిహేనుమంది ఎంఎల్‌ఎలు ఎన్నికల తరుణంలో బయిటకు రావడం సమాజ్‌వాది పార్టీలో చేరడం ఇందుకు అద్దం పడుతుంది. గతంలో వారు ఆ పార్టీకి బద్ద వ్యతిరేకులు. ఈ వెళ్లిన వారిలో బిసి, దళిత వర్గాల సీనియర్ నాయకులు, పలుసార్లు మంత్రులు, ఎంఎల్ఎలైన వారు వున్నారు. ఈ ప్రభుత్వం అట్టడుగు వర్గాల ప్రయోజనాలకు హానికరంగా వ్యవహరిస్తోందని వారు సోదాహరణంగా ప్రకటించారు. టికెట్టు వచ్చే అవకాశం లేదని తెలిసి వారు వెళ్లిపోయారని బిజెపి నాయకత్వం తీసిపారేసి మాట్లాడుతున్నా వాస్తవంలో మాత్రం చాలా కంగారు పడుతున్నది. హఠాత్తుగా ముఖ్యమంత్రి యోగి ఒక దళిత కార్యకర్త ఇంట్లో భోజనం చేసి ఫోటోలు విడుదల చేయడం ఇందుకు తాజా ఉదాహరణ. ఇదేగాక ఒక్కో నియోజక వర్గానికి యాభైమంది బి.సి నాయకులను పంపి వ్యతిరేకత పెరగకుండా ఆపాలని తంటాలు పడుతున్నారు. బి.సి ల విషయంలో బిజెపి ఇంతగా ఆందోళన చెందడానికి చాలా కారణాలే వున్నాయి. మైనారిటీలకు వ్యతిరేకంగా హిందూత్వ ప్రచారంతో రెచ్చగొట్టడం బిజెపి మౌలిక ప్రాతిపదిక అయినా గుజరాత్‌లో వలెనే యు.పి లో కూడా ప్రత్యేక తరహా కుల కూటములు కట్టింది. ఎస్.పి ని ప్రధానంగా బలపర్చే యాదవ్ యేతర బి.సి లు, ఎంబిసి లు, బిఎస్‌పి ని బలపర్చే జాతవ్ యేతర ఎస్‌సి లు, స్వతహాగా తమతో వుండే అగ్రవర్ణాలు ఆ కూటమిలో వుండేవి. 2014లోనూ, 2017లోనూ మళ్లీ 2019లోనూ దాని ఆధారంగానే బిజెపి విజయం సాధించింది. ఇప్పుడు ఎంబిసిలు యాదవ్ యేతర బిసిలు ఎస్.పి వైపు వెళ్లడం వల్ల అఖిలేష్ బాగా బలపడే అవకాశమే దాన్ని భయపెడుతున్నది. ఎస్.పి కూడా గతంలో తనపై వున్న యాదవ ముస్లిం పార్టీ అన్న ముద్ర పోగొట్టుకుని విస్తృత తరగతులను కలుపుకోవడం అవసరని అఖిలేష్ గుర్తించారు. బిజెపి బి.సి నేతలలో ప్రజ్వరిల్లిన అసంతృప్తి ఇందుకు బాగా కలసివచ్చింది. ఇప్పుడు రాజీనామాలే కాదు, 2018 లోనే వంద మంది బి.సి ఎంఎల్‌ఎలు శాసనసభ ప్రాంగణంలో నిరసన ప్రదర్శన చేశారు. వారిని దారికి తెచ్చుకునేందుకు బిజెపి అగ్ర నాయకత్వం నానా తంటాలు పడాల్సి వచ్చింది.

### అమానుషాలు, అశాంతి

ఎస్.పి, బిఎస్‌పి పాలనలో నిర్లక్ష్యానికి గురైన బి.సి, ఎస్.సి కులాలను ప్రత్యేక శ్రద్ధతో చూస్తానని హామీ ఇచ్చిన యోగి ప్రభుత్వం ఆచరణలో దాన్ని ఘోరంగా ఉల్లంఘించింది. ఈ తరగతుల విద్యార్థులు సంఖ్యలో అగ్రవర్ణాల కంటే అయిదు రెట్లు ఎక్కువున్నా మధ్యాహ్న భోజనానికి సమానంగానే 700 కోట్లు కేటాయించింది. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది వారాల్లోనే దళిత వర్గాలపై దాడులు పెరిగాయి. కోవిడ్ లోనూ కింది వర్గాలకు సహాయం తక్కువగా అందింది. గోరక్షణ పేరుతో దాడులు దేశంలోనే సంచలనం కలిగించాయి. హత్రాస్‌లో దళిత బాలికపై అత్యాచారంతో సహా ఎందరో దళిత మైనార్టి యువతులపై పాలక పక్ష ప్రముఖులు, ప్రజా ప్రతినిధుల చేసిన అఘాయిత్యాలు జాతీయ స్థాయిలో శీర్షికలైనాయి. ఇటీవల రైతాంగ ఉద్యమం పశ్చిమ యు.పి లో పెద్ద ప్రభావం చూపింది. మామూలుగానే అది చరణ్‌సింగ్ కుటుంబ నాయకత్వాన్ని అనుసరించడం పరిపాటి. వారికి సంబంధించిన రాష్ట్రీయ లోక్‌దళ్ ఎస్.పి ని బలపరుస్తున్నది. లఖింపూర్‌ఖేర్‌లో స్వయంగా కేంద్రమంత్రి అజయ్ మిశ్రా కుమారుడు అభయ్ మిశ్రా ప్రజల పైకి కారు నడిపి ప్రాణాలు తీయడం అమానుషత్వానికి పరాకాష్ట. ఇప్పుడు వ్యవసాయ విద్యుత్ రేట్లు తగ్గిస్తానని యోగి వాగ్దానం చేస్తున్నారు. ఆరోగ్య రక్షణ దేశంలోకెల్లా యు.పి లోనే అధ్వాన్నంగా వుందని నీతి ఆయోగ్ నివేదిక వెల్లడించింది. గంగానదిలో శవాలు కొట్టుకుపోవడం గగుర్పాటు కలిగించింది. నిరుద్యోగం పెరుగుదల అన్నిటికన్నా పెద్ద సవాలుగా వుంది. శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి స్వయంగా అనేకసార్లు ఆందోళన వెలిబుచ్చుతూనే అందుకు మరెవరో కారణమన్నట్టు వారిపై కఠిన చర్యలు తీసుకుంటు న్నట్టు ప్రకటించినా పాలక పార్టీ నేతలే వరుసగా నేరాలలో నిందితులుగా కోర్టుకెక్కాల్సి వచ్చింది. తాజాగా హరిద్వార్ ధర్మ సంసద్‌లో నారాయణ సింగ్ కోర్టులు, ప్రభుత్వాలు, పార్టీలన్నిటిపైనా విషం గక్కుతూ చేసిన విద్వేష ప్రసంగం ఎంత దాచినా దాగకుండా సుప్రీంకోర్టు ముందుకు వచ్చింది.

ఇవన్నీ తన పునాదిని బాగా దెబ్బ తీశాయని తెలిసినా మేకపోతు గాంభీర్యంతో యోగి గత ఏడాది పంచాయితీ ఎన్నికలు నిర్వహించారు. భారీ ఖర్చుతో ప్రచారం నిర్వహించారు. కోవిడ్ రెండవ వేవ్‌లో ఎన్నికలు జరపడం వల్ల 700 మంది సిబ్బంది చనిపోయారు. వ్రతం చెడినా ఫలం దక్కలేదన్నట్టు ఇంత చేసినా బిజెపి ఫలితాల్లో వెనకబడిపోయింది. ఎస్.పి కి చెందిన 900 మందికి పైగా అభ్యర్థులను తనవారిగా ప్రకటించుకుని జెడ్.పి ల కోసం భారీగా ముడుపులు ఇవ్వాల్సి వచ్చింది. మోడీ ప్రాతినిధ్యం వహించే వారణాసి లోనూ అయోధ్య, మథుర లోనూ కూడా ఎస్.పి ఎక్కువ స్థానాలు సాధించింది. అలాగే యోగి అదివరకు ప్రాతినిధ్యం వహించిన గోరఖ్‌పూర్‌లో లోక్‌సభ ఉప ఎన్నికలలో బిజెపి ఓటమి చవిచూసింది. ఈ పరిస్థితులలో చిన్నచితక పార్టీలతో పొత్తు పెట్టుకుని పెద్దగా ప్రచారం చేసుకుంది గాని తమ నుంచే భారీ ఫిరాయింపులు జరగడంతో అంతా బెడిసికొట్టింది. అయినా ఆరెస్సెస్ స్వయంగా బాధ్యత తీసుకుని వివిధ అనుబంధ సంఘాలకు ప్రచారం, పోలింగు బాధ్యతలు అప్పగిస్తున్నది. అయోధ్యలో రామమందిరం గురించి ప్రచారం పెంచడంతో పాటు వారణాసి ఆలయంలో విస్తరణ పేరిట మోడీ భారీ ప్రచారంతో పర్యటించడం ఇందుకోసమే. ఎవరేమి చేసినా హిందూత్వ తమను గట్టెక్కిస్తుందనీ, మైనార్టీ వ్యతిరేక ప్రచారం పనిచేస్తుందని, ప్రతిపక్షాల ఓట్ల చీలికతో సీట్లు వస్తాయని కొన్ని బలమైన భావనలు బిజెపి ప్రచారంలో పెట్టింది.

### ముస్లిం, ఎస్.సి ఓటర్ల ప్రభావం

ముప్పై ఏళ్ల కిందట 1992లో బాబ్రీ మసీదు విధ్వంసంతో ఆ రాష్ట్రంలోనే గాక దేశమంతటా మైనార్టీలలో అభద్రత పెంచిన మాట నిజమే గాని వారు యు.పి లో సంప్రదాయికంగా ఎస్‌పి కి ఓటు వేస్తూ వస్తున్నారు. ఇది సహించలేకనే యోగి ప్రచారం ప్రారంభంలోనే 'ఇది 80 శాతానికి 20 శాతానికి మధ్యన పోటీ' అంటూ హిందూ ముస్లిం విభజనకు ప్రయత్నించారు. కాని స్వతహాగా సామాజిక న్యాయానికి వ్యతిరేకమైన బిజెపి తన అసలు రూపం బయిట పెట్టుకోవడంతో మంత్రులే బయిటకు నడుస్తున్నారు. ముస్లింల విషయానికి వస్తే యు.పి జనాభాలో 20 శాతం (19.6) ముస్లిములున్నారు. 143 నియోజక వర్గాల్లో వీరు జయాపజయాలను ప్రభావితం చేయగలరు. 36 చోట్ల వారే గెలుస్తుంటారు. మజ్లిస్ నేత ఒవైసీ యు.పి లో రంగప్రవేశం చేసి ఈ ఓట్లను చీల్చడం ద్వారా బిజెపి కి మేలు చేశారనే ఆరోపణలున్నాయి. గతసారి 38 చోట్ల పోటీ చేసిన మజ్లిస్ ఈదఫా ఇప్పటికే 25 మందిని ప్రకటించింది. పైకి తీవ్రంగా విమర్శించుకున్నా పరోక్షంగా ఇది బిజెపి కి మేలు చేస్తుందని, ఈ విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ సహాయం కూడా వుంటుందని బలమైన అభిప్రాయం.

యు.పి లో రిజర్వుడు నియోజక వర్గాల ఫలితాలు కూడా నిర్ణయాత్మక ప్రభావం చూపిస్తాయి. 21 శాతం ఎస్.సి జనాభా వుందని అంచనా. 84 ఎస్.సి, రెండు ఎస్.టి స్థానాలున్నాయి. గత రెండు దశాబ్దాల ఎన్నికలను పరిశీలిస్తే ఈ స్థానాలలో ఎవరు 60 శాతం పైన తెచ్చుకుంటే వారే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మాయావతి బిఎస్‌పి తోనే ఈ సీట్లు వెళతాయనుకోవడానికి అవకాశం లేదు. అందుకే ఆమె పలుసార్లు బిజెపితో చేతులు కలపడం, సర్వజన సిద్ధాంతం తెచ్చి బ్రాహ్మణ ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నించడం చూస్తాం. 2002లో ఈ సీట్లలో బిజెపి 35, బిఎస్‌పి 24 తెచ్చుకున్నాయి. 2007లో బిఎస్‌పి నే 61 స్థానాలు తెచ్చుకోవడంతో మాయావతి పూర్తి మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేశారు. 2012, 2017లోనూ ఈ పరిస్థితి మారింది లేదు. కాకుంటే 2017లో సుప్రీం కోర్టు తీర్పు కారణంగా రెండు ఎస్.టి సీట్లు కేటాయించారు. మోడీ ప్రధాని అయ్యాక జరిగిన ఈ ఎన్నికలలో బిజెపి 70 స్థానాలు అంటే 81 శాతం తెచ్చుకుంది. అప్నాదళ్, ఎస్‌బిఎస్‌పి దానితో పాటు చెరి మూడు తెచ్చుకోగా బిఎస్‌పి రెంటికే పరిమితమైంది. ఎస్.పి ఏడు, ఒకటి ఇండిపెండెంటు పొందారు. ఈ స్థానాలలో తన బలం పెద్దగా పెరిగిందనే విశ్వాసం లేకనే మాయావతి ఎన్నికల పోరాటంలో ఒకింత నిరాసక్తయోగం ప్రదర్శిస్తున్నారు. తను గట్టిగా పోటీలో దిగితే గెలవడం వుండదు గాని ఓట్ల చీలిక ఎస్.పి ని గెలిపిస్తుందనే అంచనా ఆమెను వెనక్కు లాగుతున్నది. గతంలో నాలుగుసార్లు బిజెపితో జతకట్టిన మాయావతి ఏ అవకాశమైనా ఉపయోగించుకోగలరని చరిత్ర చెబుతున్నది.

### వివిధ పార్టీల పోటీలు

ఈ క్రమంలో కాంగ్రెస్ విషయం కూడా తప్పక చెప్పుకోవాలి. 2017లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న అఖిలేష్ అంచనాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. అప్పట్లో కాంగ్రెస్‌కు 105 సీట్లు కేటాయించగా 11 మాత్రమే తెచ్చుకుంది (ఒక విధంగా ఇది బీహార్‌లో ఆర్జేడీ విషయంలోనూ పునరావృతమైంది). 2019లో రాహుల్ గాంధీ కుటుంబ నియోజక వర్గమైన అమేథీ లోనే ఓడిపోయారు. ఇప్పుడు ప్రియాంక వదేరా అక్కడే మకాం వేసి కొంత మెరుగుపర్చడానికి ప్రయత్నిస్తున్నా పెద్ద తేడా లేదు. తానే ముఖ్యమంత్రి అభ్యర్థినని అర్థం వచ్చేట్టు మాట్లాడి మళ్లీ సవరించుకుంటున్నారు. సిపిఐ నలభై స్థానాల వరకూ పోటీ చేస్తుంటే, సిపిఎం పోటీకి ఆరు స్థానాలను నిర్ణయించింది. బిజెపి వ్యతిరేక ఓట్ల చీలిక నివారించడం కోసం, తాము ఎస్.పి కి మద్దతునిస్తామని ప్రకటించింది. అన్ని స్థానాలలో తాము పోటీ చేస్తామన్న ఆప్ పెద్ద సంఖ్యలో అభ్యర్థులను ప్రకటించింది. జెడియు బిజెపితో పొత్తు పెట్టుకోగా ఆర్జేడీ వంటరిగానే తలపడుతున్నది. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మొదట టిఎంసి పోటీ చేస్తుందని చెప్పినా తర్వాత ఎస్‌పికి మద్దతు ప్రకటించడమే గాక ప్రచారానికి వస్తున్నారు. కెసిఆర్ కూడా బిజెపి వ్యతిరేక ప్రచారంలో పాల్గొంటారని మొదట చెప్పినా ఇప్పుడు ఒమిక్రాన్ వ్యాప్తి వల్ల వెళ్లరంటున్నారు. గతంలో ములాయం సింగ్ సోదరుడైన శివలాల్ యాదవ్ అఖిలేష్‌తో విభేదించి వేరే పార్టీ పెట్టుకోవడం కూడా ఓట్ల చీలిక పెంచింది. ఇప్పుడు కూడా ములాయం చిన్న కోడలు అపర్ణా యాదవ్ వంటి వారిని బిజెపిలో చేర్చుకుని చాలా ప్రచారం చేస్తున్నా వారి రాజకీయ పునాది నామమాత్రం. ఎవరితో పొత్తులు వుండవని 2020లో ప్రకటించిన అఖిలేష్ ఇప్పుడు చరణ్‌సింగ్ మనవడైన జయంత్ చౌదరి నాయకత్వం లోని ఆర్ఎల్‌డి తో అవగాహన కుదుర్చుకున్నారు. బిజెపి అప్నాదళ్, నిషద్ పార్టీలతో సర్దుబాట్లతో సామాజిక తరగతులను ప్రసన్నం చేసుకోవాలని చూస్తున్నది. యోగి నిరంకుశ పాలనపై వ్యతిరేకత కారణంగా ఈసారి బిజెపి ఓటమి ఖాయమనే భావన బలంగా వున్నా అది ఓట్ల లోకి మారుతుందా, ప్రతిపక్షాల మధ్య చీలిక, కుల మత పొందికల ప్రభావం ఎలా వుంటుందో చూడవలసిందే. యు.పి శాసనసభ లోని 403 స్థానాలకు ఫిబ్రవరి మార్చి మధ్య ఎనిమిది దశల పోలింగ్ జరుగుతుంది. కోవిడ్ కారణంగా ఇప్పటి వరకూ బహిరంగ సభలను ఎన్నికల కమిషన్ అనుమతించలేదు. వర్చ్యువల్ ప్రచారం నడుస్తున్నది. కోవిడ్ తీవ్రతను బట్టి ఎన్నికల సంఘం నిర్ణయాలు తీసుకుంటుంది.

## వ్యాన్ బైక్ ఢీకొని బైక్ పై ప్రయాణిస్తున్న మహిళ మృతి



కొణిజర్ల ప్రజాపాలన : చింతకాని మండలం పందిళ్లపల్లి గ్రామానికి చెందిన ఎసు దుర్గ (40 )సమీప బంధువైన మరో వ్యక్తి బైక్పై వైరా వైపు వస్తుండగా పల్లిపాడు గ్రామ సమీపంలో అదుపుతప్పి కోళ్ల వ్యాను ను ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న మహిళ వ్యాన్ టైర్ల కిందపడటంతో అక్కడికక్కడే మృతి చెందింది బైక్ పై ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డ వ్యక్తిని అంబులెన్స్లో ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు ప్రమాద సంఘటనపై కొణిజర్ల ఎస్సై యతిరాజు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు ఖమ్మం తరలించారు

## గులాబీ గూటికి చేరిన తరిగోపుల మాజీ సర్పంచ్ ఎం రవి కుమార్



వికారాబాద్ బ్యూరో 24 జనవరి ప్రజా పాలన : టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్న ప్రతిపక్ష నేతలు. ప్రజా సంక్షేమమవే ప్రథమ లక్ష్యంగా సీఎం కేసీఆర్ దూరదృష్టితో అమలు చేస్తున్న ప్రతి పథకం ప్రజాకర్షణ చూరగొన్నది. వివిధ గ్రామాల రాజకీయ ప్రతిపక్షాల నేతల వలసలు ఎక్కువయ్యాయి. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కొక్క హామీని దశలవారీగా నెరవేరుస్తున్న తీరుకు నచ్చి గులాబీ దళంలో చేరికల పర్వం కొనసాగుతుంది. అందులో భాగంగానే ధారూర్ మండల పరిధిలోని తరిగోపుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎం.రవికుమార్ కు సోమవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ధారూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, ఏఎంసి చైర్మన్ ముచ్చర్ల సంతోష్ కుమార్ గుప్తా ఏఎంసీ మాజీ చైర్మన్ రాములు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రాజు గుప్తా పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి రైతుబంధు అధ్యక్షుడు రుద్రారం వెంకటయ్య ముదిరాజ్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కావలి ఆంజనేయులు ముదిరాజ్ ల ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరుటకు అవకాశాలు మెండుగా ఉంటున్నాయి.

## కలకొడిమలో పలు కుటుంబాలను పరామర్శించిన జడ్పీటీసీ దిరిశాల ప్రమీల దంపతులు..



తల్లాడ, జనవరి 24 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామంలో తల్లాడ జడ్పీటీసీ సభ్యురాలు దిరిశాల ప్రమీల, దాసురావు దంపతులు తమ స్వ గ్రామంలో పలు కుటుంబాలను సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన ఏర్పుల సామేలు మరణించడంతో ఆయన మృతదేహానికి వారు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా వడ్డే నరసింహారావు దశదిన కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఇరువురు కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఎంపీటీసీ ఆదూరి వెంకటేశ్వర్లు, తెరాస గ్రామ అధ్యక్షుడు మోహన్ రావు, వడ్డే తులిశమ్మ తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారంలో శ్రద్ధ చూపాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 24(ప్రజాపాలన, ప్రతినిధి) : సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రజా ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన వ్యాధులు నుండి ప్రత్యేక ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమస్యల కోసం అధికారుల వద్దకు వస్తారని అటువంటి వారికి అధికారుల నిర్ణయాలు ఉండాలని అన్నారు. ప్రజావాణికి ఫిర్యాదులు రాకుండా ఉండాలంటే మండల స్థాయిలో అధికారులు ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించాలని అన్నారు. ఈరోజు వచ్చిన ఫిర్యాదులను ఓపికగా విన్న కలెక్టర్ పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి తెలిపారు.

# తమ స్థలంలో జిహెచ్ఎంసీ అధికారుల అక్రమ కట్టడాలు... కుటుంబం ఆందోళన



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :కేసు కోర్ట్ పరిధిలో ఉండగా తమకు చెందిన ప్రైవేట్ ల్యాండ్ లో జిహెచ్ఎంసీ అధికారులు అక్రమంగా కాంపౌండ్ వాల్ నిర్మిస్తూ తమ నిర్మాణాన్ని కూల్చేస్తున్నారంటూ ఒక కుటుంబం ఆందోళన కు దిగితే జిహెచ్ఎంసీ, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది, పంజాగుట్ట పోలీసులు వారిని అడ్డుకున్న ఘటన సోమాజిగూడ లో జరిగింది. వివరాలలోకి వెళితే సోమాజిగూడ రాజ్ భవన్ రోడ్ లోని (6-3-1238) నెంబర్ లో గల 650 గజాలలో ఉన్న తమ ఇంటిని జిహెచ్ఎంసి డిజాస్టర్ మేనేజ్ మెంట్ అధికారులు స్వాధీనం చేసుకొని పార్కులు నిర్మించేందుకు చూస్తున్నారని కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. 2000 సంవత్సరంలో తాము సదరు స్థలాన్ని కొనుగోలు చేశామని అప్పటి నుంచి ఇంటి పన్ను కరెంటు బిల్లు చెల్లిస్తూ వస్తున్నామని తెలిపారు. సదరు స్థలంపై వివాదం తల ఎత్తడం తో తాము హైకోర్టును ఆశ్రయించామని విచారణ జరిపిన న్యాయస్థానం యథాతథ స్థితిని కొనసాగించాలని ( స్టే) 2012 సంవత్సరంలో తీర్పు నిచ్చిందని తెలిపారు. గత 15 రోజులుగా పనులు జరుగుతుండగా తాము గుర్తించి కోర్టు ఆదేశాలను ఉన్నతాధికారులకు చూపించినా పట్టించుకోకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని వాపోయారు. దీంతో పనులు జరుగుతున్న స్థలం వద్దకు రాగా డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది తమను అకారణంగా గెంటి వేస్తున్నారని వాపోయారు. ఈనేపథ్యంలో పోలీసులను ఆశ్రయించేందుకు వెళ్లగా వారు సైతం నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు అని చెప్పారు. ఇప్పటికే ఈ అంశంపై కంటెంట్ ఆఫ్ కోర్ట్ కింద న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

## దళితుల అభ్యున్నతి కోసం పాటు పడిన వ్యక్తులు డా. అంబేడ్కర్ మరియు డా.బాబు జగజ్జీవన్ రావు డా.కోట రాంబాబు....



ఎర్రుపాలెం జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేడ్కర్ మరియు డా. బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాల నిర్మాణ, భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.కోట రాంబాబు హాజరై విగ్రహాల నిర్మానాణికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం అంబేడ్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా.కోట రాంబాబు గారు మాట్లాడుతూ. గ్రామంలో ప్రముఖులు విగ్రహాలు ఏర్పాటు చేయటం సంతోషం అని అన్నారు. అలాగే గ్రామములో వున్న యువత అందరూ కూడా చైతన్యం కలిగి అన్ని రంగాలలో ముందు ఉండాలని కోరారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బహుకరించినటువంటి కూరపాటి ప్రభాకర్ కుటుంబ సభ్యులను అభినందించారు. కూరపాటి ప్రభాకర్ తాత గారు అయినటువంటి కూరపాటి పెద్ద ఏసోబు ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశాడు. అనంతరం ఇటీవలే అనారోగ్యం పాలైన గ్రామ సర్పంచ్ సుందరమ్మ గారిని పరామర్శించి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు డీసీసీబీ డైరెక్టర్ భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, గ్రామ సర్పంచ్ కూరపాటి సుందరమ్మ, కోటేశ్వరరావు, ఎంపిపి దేవరకొండ శిరీష, జడ్పీటిసి శీలం కవిత, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు శీలం వెంకట్రామిరెడ్డి, ఎంపిటిసి కూరపాటి యశోద, శీలం శ్రీనివాస రెడ్డి, జాగృతి నియోజకవర్గ ఇన్చార్జి బొబ్బిల్లపాటి బాబురావు, శీలం నర్సిరెడ్డి కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్, ఎం ఎస్ ఎఫ్ నాయకులు కూరపాటి సునీల్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేకల రమేష్, ప్రతాప్ రెడ్డి, విగ్రహ దాత కూరపాటి వెంకటరత్నం, దేవరకొండ చిరంజీవి, గట్టిగుండే కిషోర్, కమలాకర్, పుల్లారావు మరియు కమిటీ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆడ పిల్లలను ఎదగనిద్దాం.. చదవనిద్ధాం..

**జేయస్ ఎస్ డైరెక్టర్ రాధాకృష్ణ పిలుపు**



తల్లాడ, జనవరి 24 (ప్రజా పాలన న్యూస్): జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను సోమవారం జనశిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్, ముస్తఫానగర్, ఖమ్మం పట్టణం, వివిధ గ్రామాలలో ఒకేషనల్ ట్రైనింగ్స్ నడపబడుతున్న జె యస్ యస్ సెంటర్స్ లో వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా జేయస్ యస్ ఖమ్మంజిల్లా డైరెక్టర్ వై. రాధాకృష్ణ హాజరై కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలను పుట్టానిద్దాం, ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం మరియు చదవనిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఆడపిల్ల అంటే శాపం కాదు వరంలా, బంగారంలా భావించి ఆదరించాలని సూచించారు. ప్రస్తుతం ఆడపిల్లలు అన్నిరంగాలలో ముందంజలోనే ఉన్నారన్నారు. శాస్త్రసాంకేతికంగా, వృత్తివిద్యా పరంగా, ఆర్థికంగా, సామజికంగా, రాజకీయంగా ఎంతగానో అభివృద్ధి పదంలో ముందున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జె యస్ యస్ స్టాఫ్ రిసోర్స్ పర్సన్స్ జాస్మిన్, రాధ ఖైరున్నిసా బేగం, వెంకటలక్ష్మి, వైష్ణవి ఎస్ కె రజియా, గ్రామ పంచాయత్ ప్రెసిడెంట్స్, సెక్రెటరీస్, ఆశా, అంగన్వాడీ, కస్తూర్బ స్కూల్స్ టీచర్స్, జె యస్ యస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దళిత బందు రాష్ట్రమంతటా అమలు చేయాలి: దేవరకొండ కోటేశ్వరరావు



ఎర్రుపాలెం జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి:సోమవారం నాడు జరిగినటువంటి జిల్లా కార్యవర్గ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దళిత మోర్చా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరస్వామి, ఖమ్మం జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు సుదర్శన్ విచ్చేశారు. అనంతరం ఖమ్మం జిల్లా దళిత మోక్ష అధికార ప్రతినిధి బిజెపి దేవరకొండ కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్ దళిత బంధు రాష్ట్రం మొత్తం అమలు చేస్తామన్నారు, అయితే ఈ రోజున హరీష్ రావు నియోజకవర్గానికి 100 కుటుంబాలు మాత్రమే అమలు చేస్తామన్నారు. కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రం మొత్తం దళిత బంధు అమలు చేయాలని బిజెపి తరపున డిమాండ్ చేస్తున్నాం. ప్రతి ఒక్క బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సిందిగా కోరుతూ ఎర్రుపాలెం బిజెపి మండల కమిటీ నుంచి కెసిఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరస్వామి, దళిత మోర్చా జిల్లా బిజెపి అధ్యక్షులు సుదర్శన్, దేవరకొండ కోటేశ్వరరావు, బిజెపి ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి ఎర్రుపాలెం మండల అధ్యక్షులు ముక్కపాటి శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు గరికపాటి పురుషోత్తం, కిసాన్ మోర్చా సభ్యులు పుప్పాల చంద్రమౌళి, రాము గౌడ్, ఈశ్వరయ్య, పెద్ద స్వామి, బి.రమేష్, రామకృష్ణ, ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మోహన్ రావు మొదలగు వారు పాల్గొన్నారు.

## థర్డ్ వేవ్ అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కరోనా వ్యాక్సిన్ వేసుకోవాలి: కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డీ



శేరిలింగంపల్లి -ప్రజాపాలన (జనవరి 24): చందానగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున గ్రామర్ హై స్కూల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వాక్సినేషన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాల్గొన్ని వాక్సినేషన్ పక్రియను పరిశీలించారు. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కరోనా నిబంధనలు పాటించాలని.బౌతిక దురం మస్కలు తప్పనిసరిగా వాడలని సుచించారు.ప్రజలు కరోనా లక్షణాలు కనపడితే వేంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించుకోవాలని వైద్యుల సుచనలు పాటించాలని తేలిపారు..ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కే లక్ష్మణ కరెస్పాండంట్ కే శ్రీనివాసు , వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలోఆర్పీలకు హైజీన్ కిట్ లు పంపిణీ



మధిర జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఆఫీస్ లో కమిషనర్ ఆధ్వర్యంలోఫీవర్ సర్వే లో భాగంగా మధిర మున్సిపల్ మెప్మా సిబ్బంది ఆర్పీలకు యూనిసెఫ్ సంస్థ వారు అందించిన శానిటైజేషన్ కిట్లను (హైజీన్ కిట్) అందజేసిన మున్సిపల్ కమిషనర్ రమాదేవి . ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఫీవర్ సర్వే ద్వారా ప్రతి ఒక్కరూ పూర్తి సమాచారం అందిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోగలరని, కొవిడ్ నియమ నిబంధనలు పాటిస్తూ హెల్త్ సిబ్బందికి ఫీవర్ సర్వే లో మెప్మా ఆర్పీలు సహకరించగలరని, ప్రతి ఇంటికి వెళ్ళి ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలు తెలుసుకోని మెడికల్ కిట్లు అందచేయాలని ఆర్పీలకు తెలియజేశారుఅదేవిధంగా వ్యాక్సినేషన్ ప్రక్రియ రెండు డోస్ ల టీకను, సమయ నియమ నిబంధనలు పాటిస్తూ వ్యాక్షీనేషన్ ప్రక్రియ పూర్తి చెయ్యాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమీషనర్ మరియు మెప్మా ఆర్పీ లు పాల్గొన్నారు.

## జ్వరాల సర్వే వేగవంతం చేయాలి



మధిర జనవరి 24 ప్రజాపాలన ప్రతినిది : మధిర మున్సిపాలిటీలో జ్వరాల సర్వే వేగవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని 15వ వార్డు కౌన్సిలర్ కోనా ధని కుమార్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం వార్డులో కొనసాగుతున్న ఇంటింటి జ్వరాల సర్వేని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలేవరూ భయపడవలసిన అవసరం లేదన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలన్నారు. జలుబు, జ్వరం, దగ్గు లక్షణాలు కనిపించిన వెంటనే ఆశ కార్యకర్త దగ్గర ఉన్న మెడికల్ కిట్ తీసుకొని ఇంటిదగ్గర వాడుతూ ఏడు రోజులు ఇంటివద్దే ఉండాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ రెండు డోసులు టీకా తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు. కరోనా పాజిటివ్ వచ్చినంత మాత్రాన భయపడాల్సిన అవసరం లేదన్నారు. కరోనా అనేది సాధారణ జలుబు లాంటిదని ఆయన పేర్కొంది. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త మార్తమ్మ ఆర్పి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పులుమద్ది గ్రామంలో బాలికా దినోత్సవం

**సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి**



వికారాబాద్ బ్యూరో 24 జనవరి ప్రజా పాలన : ఆడపిల్ల పుడితే ఇంటికి ఆదిలక్ష్మి వచ్చినట్టేనని పులుమద్ది గ్రామ సర్పంచ్ తిమ్మాపురం మాధవ రెడ్డి అన్నారు. ఆడపిల్ల లేని ఇల్లు అడవిలో రోదన లాంటిదని గుర్తు చేశారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని పులుమద్ది గ్రామంలో బాలికల జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సర్పంచ్ మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవంగా చూసుకునేందుకు అమ్మ తర్వాత ఆడ పిల్లలేనని కొనియాడారు. ఆడ పిల్లలు ఉన్న ప్రతి ఇల్లు కళకళలాడుతుందని పేర్కొన్నారు. సృష్టికి మూలకర్తలు ఆడపిల్లలేనని ఉద్ఘాటించారు. ఇంటికి వచ్చిన అతిథులకు మర్యాదలకు ఏ కొదవ లేకుండా చూసుకునేది ఆడపిల్లలేనని వివరించారు. ఆడపిల్లల పట్ల అసమానతను చూపరాదని హితవు పలికారు. ఆడపిల్ల లేనని ఒక ఇంటికి ఇస్తే వెళ్ళేవారని వారిని చిన్నచూపు చూడరాదని సూచించారు. గ్రామంలో గ్రంథాలయాన్ని ప్రారంభించే అంశాన్ని చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ షాహేందర్ రెడ్డి, ఏఎన్ఎం అరుణ, చైల్డ్ లైన్ టీమ్ మెంబర్స్ నర్సింలు బోయిని శ్రీనివాస్ ముదిరాజ్ అంగన్వాడీ టీచర్లు ఆశావర్కర్లు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమైంది

## రాష్ట్ర నాయకులు మారగోని జంగయ్య దుయ్యా బట్టారు



ఇబ్రహీంపట్నం జనవరి 24ప్రజాపాలన ప్రతినిధి:మంచాల మండలం వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ రైతుల వివిధ సమస్యలు పరిష్కరించటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో విఫలం అయ్యింది అని అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు లక్ష లోపు రుణాలు పూర్తి స్థాయిలో మాపి చేస్తాం అని చెప్పి ఇప్పట్టి వరకు రుణాలు మాపి చేయలేదు బ్యాంక్ లో ఉన్న రుణం వడ్డీకి వడ్డీ పెరిగి పోవటంతో బ్యాంక్ లో మహిళలు డ్వాక్రా రుణాలు తీసుకున్న ఇతర ఎలాంటి రుణాలు తీసుకున్న చివరకు రైతు సాగు కోసం ప్రభుత్వంరైతు ఖాతాలో జమ చేసే రైతు బంధు డబ్బులు కూడా వదల కుండ బ్యాంక్ అధికారులు భూమి అప్పుకింద జమ చేసుకుంటున్నారు అని రైతులు ఆందోళన చెందుతున్నారు కొన్ని ప్రాంతాల్లో బ్యాంక్ అధికారులు రైతుల ఇండ్ల దగ్గరకు వెళ్లి ఇంటికి తలలు వేసే సంఘటనలు జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుంది తప్ప బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవటం లేదు అన్నారు అలాగే భూ రికార్డ్ సమయంలో ఎలాంటి కారణం చూపకుండా రైతులకు ఎలాంటి నోటీస్ లు కూడా ఇవ్వకుండా గ్రామాల్లో ఉండే బ్రోకర్ల సహాయంతో ఇష్టం వచ్చినట్టు రైతుల భూముల రికార్డ్ లు తారుమారు చేసి ఎకరాల కొద్దీ భూములు ఆన్ లైన్ రికార్డ్ లో నుండి తొలగించటం జరిగింది ఈ విషం పై తహసీల్దార్ అధికారులకు మేము భూమి కబ్జాలో ఉన్నాము మా భూమి ఆన్ లైన్ రికార్డ్ లో నుండి.తొలగించారు మా భూమి సర్వే చేసి సక్రమంగా ఆన్ లైన్ రికార్డ్ సారి చేయాలని తహసీల్దార్ అధికారులకు దారఖాస్తు చేసుకొని నాలుగు ఏండ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కావటం లేదు అన్నారు ఈ విషయం తహసీల్దార్ అధికారులను అడుగుతే ధరణి ఆన్ లైన్ పని చేయటం లేదు మా చేతులో ఏమి లేదు అంత పై నుండే అని తల తిక్క సమాధానాలు చెపుతున్నారు రెవెన్యూ అధికారులలే సరైన సమాధానం చెప్పక పోవటంతో రైతులు నాన ఆందోళన చెందుతున్నారు మా సమస్యలు పరిష్కారం అయ్యేది ఎప్పుడు అని ప్రభుత్వం రైతుల పట్ల ఇంత నిర్లక్ష్యం చేయడం చాలా సిగ్గు చేటు అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు పథకం ప్రవేశ పెట్టి సబ్సిడీ పరికరాలకు విత్తనాలకు మంగళం చెప్పింది అన్నారు రైతు బంధు పథకం రాబందులు పథకంగా మారింది ఎందుకంటే ప్రతి పేద రైతు ఏదో ఒక బ్యాంక్ లో రుణాలు పొంది ఉన్నారు అలాంటి పేద రైతులు రైతు బంధు డబ్బులు బ్యాంక్ నుండి తీసుకో లేక పోతున్నాడు అదే వందల ఎకరాల ఉన్న భూస్వాములకు ఎలాంటి బ్యాంక్ రుణాలు ఉండవు కోట్లలో రైతు బంధు డబ్బులు తీసుకుంటున్నారు అందుకే రైతు బంధు రా బందుల బందుగా మారింది అన్నారు వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులను బ్యాంక్ అధికారులు ఇబ్బంది పెట్టి పాత బకాయి అప్పు పేరిట ఇతర లోన్ డబ్బులు జమ చేసు కోకుండా బ్యాంక్ లపై చర్యలు తీసుకోవాలి లక్ష లోపు రుణాలు వడ్డీ తో సహా మాపి చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలి అని డిమాండ్ చేస్తున్నాం అలాగే భూ రికార్డ్ సమయంలో ఎలాంటి కారణం లేకుండా రైతులకు సమాచారం కూడా ఇవ్వకుండా ఆన్ లైన్ రికార్డ్ లో సక్రమంగా ఉన్న భూముల ను ఎకరాల కొద్దీ భూములు ఆన్ లైన్ రికార్డ్ నుండి తొలగించిన అప్పట్టి తహసీల్దార్ అధికారుల పై చర్యలు తీసుకోవాలి రైతులు కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూములు సర్వే చేసి ఆన్ లైన్ రికార్డ్ సక్రమంగా సారి చేసి ధరణి పోర్టలో పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం అలాగే కొన్ని ఏండ్ల నుండి తాత ముత్తతల నుండి సీలింగ్ అసైన్ మెంట్ భూములో సాగు చేసుకుంటు జీవనం సాగిస్తున్న పేద రైతులకు రికార్డ్ లో ఉన్న ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఈ పాస్ బుక్ లు ఇవ్వాలి అన్నారు రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో రైతు ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరిస్తున్నాం

# కబ్జా కోరల్లో గచ్చిబౌలి గ్రామ స్మశాన వాటిక

### కబ్జాకోరులు పరం కాకుండా కాపాడి తీరుతాం: రవి కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి -ప్రజా పాలన (జనవరి 22 ) :గచ్చిబౌలి గ్రామ , సర్వే నెంబర్ 136 లో జరుగుతున్న భూకబ్జాలు గురించి శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు రవి కుమార్ యాదవ్ దృష్టికి తెలియజేయడంతో వెంటనే కుమార్ యాదవ్ కబ్జాకు గురైన స్థలం కు చేరుకొని పరిశీలించగా ఎనిమిది ఎకరాల స్థలం మాజీ ఎమ్మెల్యే బిక్షపతి ముస్లింలకు, ఎస్సీలకు స్మశాన వాటికలను వారికి కేటాయించడం జరిగింది, వారి దగ్గర కేటాయించినటువంటి లీగల్ డాకుమెంట్స్ అన్ని ఉన్నప్పటికీ స్మశానవాటిక లకు పూర్తిగా ఫెన్సింగ్ కూడా వేసి ఉంది, ప్రైవేటు వ్యక్తులు కొంతమంది ఫెన్సింగ్ ను ను కూల్చేసి కబ్జా చేయడం జరిగింది ,అలాగే అక్కడ ఉన్న కంకర గుంట అనే భావి ని కూడా పూర్తిగా మట్టితో పూడ్చేసి చేసి అమ్ముకోడానికి టిఆర్ఎస్ పార్టీ నాయకుల అండదండలు, తెలంగాణ ప్రభుత్వ అండదండలు తీసుకొని కబ్జాకోరులు ప్రభుత్వ స్థలాన్ని కాజేయలని చూస్తున్నారుఅని స్మశాన వాటిక ను కూడా కబ్జా చేస్తున్న తెరాస పార్టీ పద్దతి చూస్తుంటే సిగ్గు వస్తుందని ఆయన అన్నారు , పక్కనే ఉన్నా గచ్చిబౌలి విలేజ్ స్థలాన్ని కూడా కబ్జా చేయటం జరిగిందని ఈ విషయం అందరికి తెలిసిందే అప్పటికీ స్థానిక ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు పోయిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు , తెరాస పాలనలో కబ్జాదారుల దోపిడీదారులు ఎక్కువ అయిపోయారు టిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ,అధికారులు కూడా ఏమి పట్టనట్లు వ్యవహరించటం దుర్మార్గపు చర్య, ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదు, స్మశాన వాటిక ను కాపాడే నిజంగా కార్యచరణ మొదలుపెడతామని దీనిమీద అ రేపు వెంటనే మండల రెవెన్యూ అధికారులును కలిసి, మాట్లాడి తక్షణమే తగు చర్యలు తీసుకునేలా బాధ్యత తీసుకుంటామని స్మశాన వాటిక ను ఎస్సీలకు చెందేలా గచ్చిబౌలి విలేజ్ ప్రజలకు భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు ,పాల్గొనడం జరిగింది.




ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |



# నూతన మేనేజింగ్ కమిటీని అభినందించిన ప్రభుత్వ విప్ గాంధీ



శేరిలింగంపల్లి -ప్రజాపాలన (జనవరి 24 ) :దాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ స్వామి అయ్యప్ప కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ మేనేజింగ్ కమిటీ కి నూతనంగా ఎన్నుకోబడిన నూతన కార్యవర్గ సభ్యులు ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. గాంధీ మాట్లాడుతూ అయ్యప్ప సొసైటీ కాలనీ లో నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. అదేవిధంగా అయ్యప్ప సొసైటీ కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని , ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, అయ్యప్ప సొసైటీ కాలనీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,తెరాస నాయకులు వాసు మరియు శ్రీ స్వామి అయ్యప్ప కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ కంచర్ల.మాధుసూధన్ రెడ్డి , సెక్రటరీ కూచిపూడి వెంకటేశ్వరరావు కెవి రావు ,ట్రెజరర్ ఎం వి వి కె ప్రసాద్ చిన్న ప్రసాద్ ,వైస్ ప్రెసిడెంట్ దామ వెంకటరత్నం .డి వి రత్నం , కమిటీ మెంబర్లు బాలకిషన్ భూక్య ,భవాని పోరెడ్డి ,పద్మజ చెట్పల్లి మరియు కాలనీ వాసులు గోపాల్ రెడ్డి, రాంనారాయన్ , భూపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మహేష్ , సోమిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పదహారు కరోనా కేసులు నమోదు

### మండల ప్రాథమిక ఆసుపత్రి డాక్టర్ వైద్యురాలు సునితా



జన్నారం రూరల్ జనవరి 24 ప్రజాపాలన:- మండల ప్రాథమిక ఆసుపత్రిలో పదహారు కరోనా కేసులు నమ్మోదయ్యాయాని జన్నారం ప్రాథమిక ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సునితా తెలిపారు, సోమవారం మధ్యాహ్నం జన్నారం ప్రాథమిక ఆసుపత్రిలో యాభై మందికి కరోనా పరీక్షలు చేశామని అమె అన్నారు, వీరిలో పదహారు మందికి కరోనా పాజిటివ్ గా గుర్తించడం జరిగిందని అమె తెలిపారు, మండలంలో కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయని అన్నారు, ఈ నేపథ్యంలో మండల ప్రజలు మాస్కులు దరించి భౌతిక దూరం పాటిస్తూ నిబందనాలు అనుసరించాలని అమె కోరారు, కాగా గడిచిన పది రోజులగా జన్నారం మండలంలో నమ్మోదైన కేసులు అరువై కరోనా పాజిటివ్ కేసులుగా పరిగనించామన్నారు.

## బోడుప్పల్లో కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, కార్పొరేటర్లతో కలిసి 48 మందికి కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, కార్పొరేటర్లులు కొత్త చందర్ గౌడ్, చీరాల నరసింహ, సుమన్ నాయక్, కొత్త దుర్గమ్మ, కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కొత్త శ్రీవిద్య, కో ఆప్షన్ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం లాంటిది కళ్యాణ లక్ష్మీ పథకం

### మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) :పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం వరం లాంటిదని కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి తెలిపారు. పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కేసీఆర్ మేనమామగా మారినారని అన్నారు. మేయర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకం దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఈ మేరకు 20 డివిజన్ కార్పొరేటర్ కౌడే పోచయ్య తన డివిజన్లోని లబ్ధిదారులకు మంత్రి, మేయర్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ డా పి.రామకృష్ణ రావు, మేడిపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, కార్పొరేటర్లు కేతావత్ సుభాష్, కోల్తూరు మహేష్, బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి, అలువాల సరిత, ఎంపల్ల అనంత్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ ఇర్ఫాన్, పార్టీ నాయకులు మాడుగుల చంద్రా రెడ్డి, పప్పుల అంజిరెడ్డి, యాసారం మహేష్, లేతాకుల రఘుపతి రెడ్డి, బండి సతీష్ గౌడ్, అలువాల దేవేందర్ గౌడ్, పాశం బుచ్చి యాదవ్, చెరుకు పెంటయ్య గౌడ్, జావిద్ ఖాన్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ త్వరగా కోలుకోవాలని జాగృతి కార్యకర్తలు పూజలు



బీరుపూర్, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ తుంగూర్ శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి ఆలయంలో తెరాన మండల్ జాగృతి కార్యకర్తల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ కరోనా భారీ నుండి త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి రావాలని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహచారు. ఈ కార్యక్రమంలో బీరుపూర్ మండల జాగృతి అధ్యక్షుడు నారపాక రవీందర్ మ్యాదారవేణి మల్లేష్ పర్వతం మహేందర్ నారపాక గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ కు పాలాభిషేకం చేసిన తెరాస కార్యకర్తలు



బీరుపూర్, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి):బీరుపూర్ మండల్ కొల్వాయి గ్రామంలో బీరుపూర్ మండల యువజన కమిటీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని మెరుగైన మౌలిక సదుపాయాలు నాణ్యమైన విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే అకడమిక్ ఇయర్ ఒకటి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రారంభించాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలిపారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో దళితబందును నియోజకవర్గానికి 100 కుటుంబాల చొప్పున ఎంపిక చేయాలని నిధులు కూడ మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు గాజర్ల రాంచందర్ గౌడ్ కొండపల్లి అజిత్ రావు మాజి సర్పంచ్ ముక్క శంకర్ జక్కినపల్లి శ్రీనివాసరావు రామకిస్టు గంగాధర్ చిక్రం మారుతి సతీష్ ఎదుల నర్సయ్య బౌతు రాజేష్ పర్వతం మహేందర్ వెయ్య సుధాకర్ దుంపేట సౌజన్ సర్ద ఏసు మ్యాదరవేని మల్లేష్ మేడి మురళి బేర అశోక్ చెట్ల రాజశేఖర్ పూడూరి మోగిలి తెరాస కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మా సంస్కృతి

చిన్నప్పుడు మా ఊర్లో చిరుతల రామాయణం పాడుతూ నామాలు పెట్టుకొని ఒక భక్తుడు జీవితమంతా రోడ్లపై తిరిగేవాడు. మా ఇంటికి బుర్రకథలు చెప్పేవాళ్లు, శారదకారులు రకరకాల కులాల కళాకారులు వచ్చి జానపద, పౌరాణిక కథలు పాడి వినిపించే వాళ్లు. అమ్మ వాళ్లకు కొన్నన్ని బియ్యం పెట్టేది.

జాప్తాపురం, వెంకటాపురం చుట్టాలు వచ్చినప్పుడు అరటిపళు లేదా మక్కంకంకులు, పల్లె కాయలు, ఆనపకాయ, మిరపకాయలు, కూరగాయలు పండినవని కొన్ని ఇవ్వడం. అంగట్లో అమ్ముకోడానికి తెచ్చిన వాటి నుంచి కొన్ని పెట్టడం, చాలా సంతోషంగా వుండేది.

తాత బట్టల ఖాతాదారులు పెంబెట్ల, కోనాపూర్, నాగనూర్, లచ్చక్కపేట, రంగపేట, రేచిపల్లి, లక్ష్మిదేవిపల్లి, వ్యవసాయదారులు, వృత్తిదారులు, జగిత్యాలకు షాపింగ్‌కు, అంగడికి అమ్మకాలకు, కొనుగోళ్ళకు వచ్చినప్పుడు అవి, ఇవి ధాన్యం ఇవ్వడం, కొన్ని తక్కువ ధరకు ఇవ్వడం. ఏడాది సరిపోయే చింతపండు, పసుపు, ఉల్లిగడ్డలు, జీలకర్ర, ఆవాలు, పప్పులు ఒకేసారి కొనిపెట్టుకోవడం జరిగేది. వస్తుమారకం పద్ధతిలో కొన్ని కొనుగోళ్లు జరిగేవి. మేము చిన్నప్పుడు బొగ్గుతో నడిచే బస్సును చూడడం వింతగా వుండేది. చిన్నప్పుడు నడిచి జాప్తాపూర్, వెంకటాపూర్, శ్రీరాములపల్లె చుట్టాల ఇంటికి వెళ్ళి రావడం ఉత్సాహంగా వుండేది. అక్కడ ఇంట్లో కన్నా మంచిగా చుట్టాలు వచ్చారని కమ్మని వంటలు చేసి మర్యాద చేసే వాళ్లు.

చిన్నప్పుడు జగిత్యాల సమీపంలోని ధరూర్ వచ్చిన క్రైస్తవ ఫాదర్ గురువు పట్ల అమ్మమ్మకు తన ఛాతి మంట తగ్గుతుందని నమ్మకం కలిగింది. ఆయనను చూడడానికి ఆశీర్వచనం పొందడానికి వచ్చిన వాళ్ళతో నాలుగు కి.మీ. రోడ్లు నిండిపోయింది. వాళ్ళతో పాటు అమ్మమ్మ ఛాతి నొప్పి కోసం వెళుతూ నన్ను తీసుకొని వెళ్ళినప్పుడు కంకర రాయితో బ్రొటన వేలు పగిలిపోయింది. ఆయన ఆశీర్వచనంతో శరీరం, మనస్సు పులకించినట్టయింది. ఇంటికి వచ్చేసరికి దెబ్బమానిపోవడం ఆశ్చర్యం కలిగించింది, ఆనందం కలిగించింది. అలా చిన్నప్పుడు ఎన్నో ఊహలు, భావాలు, భ్రమలు వాస్తవాలుగా కనిపించేవి. నేను చందమామ, బాలమిత్ర కథల్లో లాగా, అమ్మ చెప్పే కథల్లో లాగా సాహస కృత్యాలు చేసి రాజకుమార్తెలను, దేవకన్యలను గెలుచుకోవాలి. ఏడేడు సముద్రాలు దాటి అయినా వెళ్లాలి అని అన్పించేది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## తాండూర్ మండలంలో ఫీవర్ సర్వే

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : తాండూర్ మండలంలో ఫీవర్ సర్వే సాగుతోంది కరుణ వ్యాధి వ్యాప్తి చేయడానికి సర్వే జరుగుతుంది ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పాల్గొని ప్రసంగిస్తూ కరుణ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని కరుణ వ్యాధి గురించి భయపడకు అని చెప్పారు కరుణ వ్యాధి గురించి భయపడి ప్రైవేట్ హాస్పిటల్ లో డబ్బులు ఖర్చు చేస్తారని చెప్పారు ప్రభుత్వం అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉందని చెప్పారు తెలిపారు ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే పూర్తి చేసుకొని అందరూ సహకరించాలని కోరారు తాండూర్ నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలాల్లో జరుగుతోంది కరుణ వ్యాధి గురించి తాండూరు మాతాశిశు కేంద్రంలో పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేస్తున్నారు కరుణ వ్యాధి కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి

## శ్రీ రక్ష సేవా సమితి ఆధ్వర్యంలో గుండె ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



రాయికల్ జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) రాయికల్ పట్టణ కేంద్రం కు కు చెందిన మహమ్మద్ ముఖిదుకు ఇటీవలే గుండెకు బైపాస్ ఆపరేషన్ చేయించుకున్నారు, ఆ విషయం తెలుసుకున్న శ్రీ రక్ష సేవా సమితీ సభ్యులు ఆయనకు ఆర్థిక సహాయం కింద పదివేల రూపాయలు లు సహాయం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ రక్ష సేవా సమితి అధ్యక్షులు కొత్తపెల్లి గంగాధర్ ఆర్గనైజర్ సామల సతీష్, కోశాధికారి మోరా నరేష్,ఉపాధ్యక్షులు బండి ప్రవీణ,కైరం శ్రీనివాస్, కార్యదర్శి దాసరి హరిప్రసాద్, వట్టి మల్ల సుధాకర్ ,ఉడుత రామ్ సురేష్ , మచ్చ గణేష్ ,సిద్ధం శెట్టి శశికుమార్ ,గూడూరు నరేష్ ,రమేష్, రమేష్ కుందారపు తదితరులు పాల్గొన్నారు.

# 317 జిఓ ను వెంటనే రద్దు చేయాలి

**రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేష్**




మంచిర్యాల టౌన్, జనవరి24, ప్రజాపాలన: 317 జిఓ ను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు ఉద్యోగ ఉపాధ్యాయుల విభజన కోసం విడుదల చేసిన 317 జిఓ ను వెంటనే రద్దు చేసి స్థానికతను కూడా పరిగణలోకి తీసుకొని అందరు ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చెపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులు ఎన్ని ఆందోళన కార్యక్రమాలు చేసిన కూడా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో అనేక తప్పులు దొర్లినప్పటికీ వాటిని పరిష్కరించకుండా నే ఆదరాబాదరాగా ముగించడం బాధా కరమని అన్నారు.దింతో రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది కి పైగా ఉద్యోగ ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదురవ్వ డం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం పంతాలకు పోకుండా ఇకనైనా ఉపాధ్యా య సంఘాలతో మేధావులతో చర్చలు జరిపి అవసరమైతే సూపర్ న్యూమరీ పోస్టులు ఏర్పాటు చేసి అందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈనెల 26వ తేదీ నుండి వచ్చే నెల 12వ తేదీ వరకు అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతు న్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బాధిత ఉపాధ్యాయులు దూడ రాజ నర్సు, బాబు, సత్యనారా యణ, నాగేష్ ,తిరుపతి , శారద , విజయలక్ష్మి , సుధీర రాణి, అశోక్ ,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ పథకం పేదలకు వరం లాంటిది: మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) :కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం పేద ప్రజలకు వరం లాంటిదని కార్మికశాఖ మంత్రి వర్యులు చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ రామకృష్ణారావు, కార్పొరేటర్లతో కలిసి లబ్ది దారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ మేరకు 2వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సుభాష్ నాయక్ డివిజన్లోని లబ్ధిదారునికి మంత్రి, మేయర్ చేతుల మీదుగా షాదీ ముబారక్ చెక్కును అందజేశారు.

## మున్నూరు కాపు సంఘం నాయకులు పరామర్శ



మధిర జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధిమధిర మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు మున్నూరు కాపు సంఘం నాయకులు కుటుంబం కలిసి ప్రముఖ వ్యాపారవేత్త వెంకటేశ్వరరావు మనోధైర్యం చెప్పి జనం లో వుండే వ్యక్తి ప్రముఖ వ్యాపారవేత్త తిరువేద్దుల వెంకటేశ్వరావు కాళ్ళు జారీ కింద పడ్డారు కాళ్ళు విరిగినది పరామశిచడానికిఆయనకు అండగా కాపు సంఘం నాయకులు ఉంటారని వారి కుటుంబానికి మరో మనోధైర్యం చెప్పారు మధిర మున్నూరుకాపు మండల అధ్యక్షుడు ఆళ్ళ కృష్ణ,మండడప వెంకట నారాయణ,పసపులేటి నాగేంద్ర శ్రీనివాస్, చెల్లమల్లా శ్రీనివాసరావు, దేవిశెట్టి కృష్ణ, అన్నెం గోపాల్రావు, రామకృష్ణ, దనిశెట్టి భాస్కరావు, శంకరశెట్టి వెంకటేశ్వర్లు, కల్యాణపు నాగరాజు ఇతరులు పాలుగొన్నరు

## మధిర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు



మధిర జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధినిత్యం జనంలో ఉంటూ జనం కోసం పని చేస్తూ అలుపెరుగని సైన్యంలా ముందుకు పోతున్న యఫ్. ఎక్బ్ల కమిటీ చైర్మన్ మా అన్న శ్రీ వద్దిరాజు. రవిచంద్ర గాయత్రి రవి కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.తెలిపినవారు ప్రజల మనిషి సేవ నాయకుడు మున్నూరు కాపు బిడ్డ పుట్టిన రోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా జిల్లా మంత్రి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి అన్ని నియోజకవర్గ పరిధిలో మున్నూరు కాపు సభ్యులు ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు మున్నూరు కాపు నియోజకవర్గ ఇంచార్జ్అధ్యక్షుడు ఆళ్ళ కృష్ణ నియోజకవర్గంలో , మున్నూరు కాపు సభ్యులు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలుభారీగా తరలి వెళ్లారు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నీలం వెంకీటేశ్వరావు, కాపు నాయకుడు పసపులేటి నాగేంద్ర శ్రీనివాస్ రావు, ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు కామిశెట్టి శ్రీనివాసరావు, సూరంశెట్టి భాస్కరావు, మలేల లక్ష్మనరావు, బోనకల్ మండల అధ్యక్షుడు సాధం కొండలు, ముదికొండ మండల్ అధ్యక్షుడు కనపర్తి శ్రీనివాసరావు, చింతకాని మండల అధ్యక్షుడు తిరుపతి అంజయ్య, కుడవటిగంటి మురళి, మరియు ఇతర మున్నూరు కాపు సభ్యులు శుభాకాంక్షలు తెలియచేసారు.

## నారాయణ్ ఖేడ్ లో యన్.ఆర్.ఇ.జి.యస్. సిమెంట్ రోడ్లకు 7 కోట్లు మంజూరు



హైదరాబాద్ 24 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 7 కోట్ల రూపాయల సిమెంట్ రోడ్ల పనులు మంజూరైనట్లు స్థానిక శాసనసభ్యులు యం.భూపాల్ రెడ్డి ప్రకటించారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ రోడ్డు పనులు 2019-20 సంవత్సరం లో మంజూరీ చేసినారు. 2020 మార్చి నెల వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా 2020 లో కరోనా మహమ్మారి కారణంగా కొన్ని పనులను ప్రారంభించలేక పోయారు. మారుమూల గ్రామాల్లో పక్కా రోడ్లను తయారు చేయాలనే తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం 2021-22 సంవత్సరం లో సిమెంట్ రోడ్ల ను మంజూరు చేసినది. దీనిలో భాగంగా సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ 6 మండలాల పరిధిలోని గ్రామాల్లో 132 సిమెంట్ రోడ్ల పనులకు గాను 7 కోట్ల రూపాయలు 2021-22 సంవత్సరానికి గాను మంజూరు చేసినట్లు శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ప్రకటించారు.

1.కల్హేర్ మండల పరిధిలో 22 సిమెంట్ రోడ్ల పనులకు గాను 125 లక్షలు.
2.కంగ్టీ మండల పరిధిలో 22 సిమెంట్ రోడ్ల పనులకు గాను 115 లక్షలు.
3.సిర్గాపూర్ మండల పరిధిలో 19 సిమెంట్ రోడ్ల పనులకు గాను 110 లక్షలు.
4.మనూర్ మండల పరిధిలో 17 సిమెంట్ రోడ్ల పనులకు గాను 95 లక్షలు.
5.నాగల్ గిద్ద మండల పరిధిలో 24 సిమెంట్ రోడ్ల పనులకు గాను 125 లక్షలు.
6.నారాయణ్ ఖేడ్ మండల పరిధిలో 28 సిమెంట్ రోడ్ల పనులకు గాను 140 లక్షలు.

ఈవిధంగా నియోజకవర్గ పరిధిలో 132 సిమెంట్ రోడ్ల పనులకు గాను 7 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు స్థానిక శాసనసభ్యులు ప్రకటించారు. సిమెంట్ రోడ్ల పనులకు అంచనాలను వెంటనే తయారు చేసి పనులను ప్రారంభించ వలసినదిగా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 2019-20 సంవత్సరం లో పరిపాలన ఆమోదం పొందిన పనులను కూడా సకాలంలో పూర్తి చేయాలని ఈసందర్భంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద అధికంగా సిమెంట్ రోడ్ల పనులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కెసీఆర్, సహకరించిన మంత్రులు హరీష్ రావు మరియు ఎర్రబెల్లి దయాకర్ రావు లకు ఖేడ్ నియోజకవర్గ ప్రజల తరపున శాసనసభ్యులు మహారెడ్డి భుపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## మీనవోలు సొసైటీ నందు 82 మంది రైతులకు రుణమాఫీ



ఎర్రుపాలెం జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి: టిఆర్ఎస్ ప్రభుత్వం 50,000 లోపు రైతులకు రుణమాఫీ ని ఇవ్వడం జరిగింది.దీనిలో భాగంగా మీనవోలు సొసైటీ లో 82 మందికి రుణ మాఫీ వచ్చింది. సొసైటీ అధ్యక్షులు కుడుముల మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ రాంబాబు డైరెక్టర్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది ప్రేమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ కళాశాల యందు జాతీయ బాలిక దినోత్సవం



ఎర్రుపాలెం జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని ఎర్రుపాలెం గ్రామంలో గల కస్తూరిబా గాంధీ కళాశాల యందు జరిగిన జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి శ్రీమతి దేవరకొండ శిరీష పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి భారతావని భవిష్యత్తు వనిత లు అని అందుకని స్కూలు దశ నుండే పురుషాధిక్యత ఉన్న ఈ సమాజంలో జీవితాన్ని కొనసాగించాలంటే ధైర్యంగా బ్రతకడం నేర్చుకోవాలని , ఆ విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ కళాశాల ఎస్ వో సరితా మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చిన్నారిని ఆదుకోండి



జన్నారం రూరల్ జనవరి 24 ప్రజాపాలన: మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన జాడి రాజన్న సునితా దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు, ఆ దపంతుల కుమారుడైన సాయివర్ధన్ (12) కొంతకాలంగా కిడ్నీ సమస్యతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు, ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ కుమారుడు వైద్యకోసం 12 లక్షలు వరకు ఖర్చువుంతుదని నిమ్స్ వైద్యులు తెలిపారు, నిరుపేద కుటుంబానికి చెందిన దంపతులు కష్టపడి సంపాదించిన సొమ్ము ఇరుగు పొరుగు కలపి 2 లక్షల వరకు ఖర్చు చేశామని తెలిపారు, కుమారుడు వైద్యుకోసం 12 లక్షలు పెట్టే ఆర్థిక స్తోమత లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు, కుమారుడు కిడ్నీ సమస్య చికిత్సకు అవసరమైన సహాయం కోసం ఎదురు చేస్తున్నామని వారు తెలిపారు, దాతలు ముందుకు వచ్చి మానవత్వంతో వారికి తోచిన సహయం అందించాలని, మానవాతవాదులు సహయన్ని అందించి ఆదుకోవాలని అ నిరుపేద జాడి రాజన్న సెల్ నెం. 6300640865 దంపతులు కోరుతున్నారు.

## పకడ్బంధీగా జ్వరం సర్వేను చేపట్టాలి

**జడ్పిటిసి అరిగేల నాగేశ్వర్ రావు**



ఆసిఫాబాద్ , జనవరి 24 , ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న జ్వర సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెరాస రాష్ట్ర సహాయ కార్యదర్శి, జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాపు నగర్ లో డాక్టర్ సత్యనారాయణ తో కలిసి, వైద్య సిబ్బంది చేపడుతున్న జ్వర సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి, కోవిడ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతి ఇంటికీ తిరుగుతూ సర్వే చేయాలని జ్వరం తో ఉన్న వారిని గుర్తించి వారికి కిట్లను అందజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించి, భౌతిక దూరాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము గౌడ్, కోట వెంకన్న, సుగుణాకర్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీని కాపాడిన అంబులెన్స్ సిబ్బంది



మధిర జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధిమధిర మండలం లోని సిరిపురం గ్రామంలో పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీకి అత్యవసర సేవలు అందించడంతో పాటు కాన్పు చేసి తల్లి బిడ్డను క్షేమంగా కాపాడటం జరిగింది. ఈరోజు తెల్లవారుజామున సిరిపురం గ్రామానికి చెందిన మేడం ధనలక్ష్మి (20 )కీ పురిటి నొప్పులు రావడంతో గ్రామస్తులు 108 కి సమాచారం ఇవ్వడంతో మధిర నుండి 108 అంబులెన్స్ అక్కడకు వెళ్లి నొప్పులతో బాధపడుతున్న మహిళల ను అంబులెన్స్ లోకి తీసుకొని ఆమెను పరీక్షించగా రెండవ కాన్పు కావడంతో మధిర వెళుతుండగా మార్గమధ్యంలో మహిళకు నొప్పులు ఎక్కువ కావడంతో వంగవీడు స్టేజీ వద్ద అంబులెన్స్ ను ఆపి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గజ్జలకొండ శివ నాగేశ్వరరావు పైలెట్ రాజు ఆమెకు ప్రథమ చికిత్స అందించి సుఖప్రసవం చేయడం జరిగింది. ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది.తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. ఆమెను మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది.108 సిబ్బందిని కుటుంబ సభ్యులు అభినందించారు.

# వైరల్ అవుతున్న రకుల్ రిక్వెస్ట్



టాలీవుడ్ స్టార్ హీరోల్లో దాదాపు అందరితో స్క్రీన్ షేర్ చేసుకున్న ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడు ప్రస్తుతం తెలుగు తో పాటు హిందీ తమిళంలో కూడా నటిస్తోంది. హిందీలో ఈమె చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ గా హిట్ కాకున్నా కూడా వరుసగా అక్కడ చిన్నా చితకా ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. తాజాగా ఈఅమ్మడు తెలుగు లో పెద్ద సినిమాల్లో ఆఫర్లు దక్కించుకోలేక పోతుంది. ఈమె నటించిన సినిమాలు ఈ ఏడాదిలో విడుదల అయ్యేందుకు సిద్దంగా ఉన్నాయి. కాని కొత్తగా ఈ అమ్మడికి ఆఫర్లు మాత్రం చిక్కడం లేదు. గత ఏడాది చేతిలో పలు సినిమాలతో బిజీగా ఉన్న రకుల్ ప్రీత్ సింగ్ ఇప్పుడు మాత్రం ఆఫర్లు లేక ఎదురు చూస్తున్నట్లుగా గత కొన్నాళ్లుగా మీడియాలో వార్తలు వస్తున్నాయి.మీడియాలో వచ్చిన వార్తలు నిజమే అన్నట్లుగా తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఉన్నాయి. రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తనకు తెలుగు తో పాటు తమిళం మరియు హిందీలో మాట్లాడగలను.. పలు భాషల్లో నటించిన అనుభవం ఉంది. కనుక నాకు పాన్ ఇండియా సినిమాల్లో అవకాశాలు ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేసింది. హీరోయిన్స్ ఇలా అవకాశాలు ఇవ్వమంటూ విజ్ఞప్తి చేయడం కెరీర్ ఆరంభంలో చూస్తూ ఉంటాం. కాని రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్ ఆరంభించి దాదాపుగా పదేళ్లు కావస్తుంది. ఈ సమయంలో రకుల్ అవకాశాల కోసం ఇలా రిక్వెస్ట్ పెట్టుకోవడం ఏంటో అంటూ కొందరు ముక్కున వేలేసుకుంటున్నారు. అది కాకుండా రకుల్ ప్రీత్ సింగ్ తనకు పాన్ ఇండియా సినిమా ఛాన్స్ లు కావాలంటూ రిక్వెస్ట్ చేయడం విడ్డూరంగా ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.రకుల్ ప్రీత్ సింగ్ ఒకానొక సమయంలో మహేష్ బాబు తో ఒక సినిమా లో అవకాశం దక్కించుకుని డేట్లు లేకపోవడంతో ఆ సినిమా నుండి తప్పుకుంది. తమిళంలో ఒక స్టార్ హీరోకు కూడా డేట్లు లేక పోవడంతో నో చెప్పింది. అంతటి స్టార్ డమ్ ను అనుభవించిన రకుల్ ప్రీత్ సింగ్ ఇప్పుడు ఇలాంటి రిక్వెస్ట్ చేయడం ఏంటి అంటూ సినీ వర్గాల వారు కూడా ముక్కున వేలేసుకుంటున్నారు. సినిమా ఇండస్ట్రీలో రిక్వెస్ట్ లతో అవకాశాలు దక్కడం అరుదుగా జరుగుతుంది. మేకర్స్ తమకు అవసరం ఉంటే తప్పకుండా తీసుకుంటారు. అంతే తప్ప ఇలాంటి రిక్వెస్ట్ లను కన్సిడర్ చేస్తారా అంటే డౌటే అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మొన్నటి వరకు ఆఫర్లు లేవంటూ మీడియాలో కథనాలు వస్తే వారిపై కోపగించుకున్న రకుల్ ప్రీత్ సింగ్ ఇప్పుడు తనకు అవకాశాలు ఇవ్వాలంటూ అడగడం చూస్తుంటే కాల చక్రం ఎంత స్పీడ్ గా తిరుగుతుంది కదా అనిపిస్తుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. రకుల్ లేడీ ఓరియంటెడ్ చిత్రాలతు చేస్తూ కెరీర్ ను మళ్లీ నిలుపుకునే ప్రయత్నం చేస్తే ఉత్తమం అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## రంగ రంగ వైభవంగా" ఫస్ట్ లుక్ విడుదల



మెగాస్టార్ చిరంజీవి మేనల్లుడు ఉప్పెన సినిమాతో సూపర్ హిట్ కొట్టిన పంజా వైష్ణవ్ తేజ్ తాజాగా రంగ రంగ వైభవంగా అనే ప్రేమకథతో రాబోతున్నాడు. ఆదిత్య వర్మ ఫేమ్ గిరీశయ్య దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ ఈరోజు విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో హీరో నవ్వుతూ ఉండగా, అందాల నటి కేతికా శర్మ అయోమయంగా కనిపిస్తోంది. సంప్రదాయ వస్త్రధారణలో ఈ జంట చాలా అందంగా కనిపిస్తుంది. రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది.ఈ చిత్రంలో వైష్ణవ్ తేజ్ డాక్టర్ పాత్రలో నటిస్తున్నట్లు కూడా ధృవీకరించబడింది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్‌ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సెన్సేషనల్ కంపోజర్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# 'పుష్ప ది రూల్' పై ఆసక్తిని రెట్టింపు చేస్తున్న క్రేజీ గాసిప్..!



అల్లు అర్జున్ – డైరెక్టర్ సుకుమార్ కాంబోలో వచ్చిన హ్యాట్రిక్ మూవీ 'పుష్ప ది రైజ్' బాక్సాఫీస్ వద్ద భారీ హిట్ గా నిలిచింది. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో రెండు భాగాలుగా ఈ సినిమా రానుందనే సంగతి తెలిసిందే. ఫస్ట్ పార్ట్ సక్సెస్ అవడంతో ఇప్పుడు రెండో భాగం "పుష్ప: ది రూల్" పై అంచనాలు రెట్టింపు అయ్యాయి. కూలీగా జీవితాన్ని ప్రారంభించిన పుష్పరాజ్.. స్మగ్లింగ్ సిండికేట్ ను శాసించే స్థాయికి ఎలా ఎదిగాడనేది 'పుష్ప: ది రైజ్' చిత్రంలో చూపించారు. సెకండ్ పార్ట్ లో శత్రువులను ఎదుర్కొని నేర సామ్రాజ్యాన్ని ఎలా పాలించడానేది ఆసక్తికరంగా చూపించబోతున్నారు. నిజానికి 'పుష్ప' చిత్రాన్ని రెండు భాగాలుగా చేస్తున్నారనగానే అందరూ 'బాహుబలి' 'కేజీయఫ్' లతో పోలికలు పెట్టారు. అయితే 'పుష్ప: ది రైజ్' ను బాహుబలి తరహా ట్విస్ట్ తో ముగించలేదు. 'కేజీయఫ్' మాదిరిగా రెండో భాగంలో హీరో ఏం చేయబోతున్నాడనే ఇంట్రెస్ట్ ని ప్రేక్షకుల్లో కలిగించే ఎండింగ్ ని ఎంచుకున్నారు.'పుష్ప-1' లో జాలి రెడ్డి – మంగళం శీను మరియ అతని భార్య దాక్షాయణి – భన్వర్ సింగ్ షెకావత్ వంటి విలన్ పాత్రలకు ముగింపు పలకలేదు. ఇవి రెండో భాగంలో పుష్పరాజ్ మీద ప్రతీకారం తీర్చుకోడాని ప్రయత్నాలు చేయనున్నాయి. దీనికి తోడు "పుష్ప: ది రూల్" చిత్రంలో ఓ ట్విస్ట్ ఉంటుందని ఇప్పుడు ఓ క్రేజీ గాసిప్ వైరల్ అవుతోంది.పుష్పరాజ్ పక్కనే ఉండే కేశవ అలియాస్ మొండేలు పాత్రకు మొదటి భాగంలో ప్రాధాన్యత ఇచ్చారు. సినిమా మొత్తం ఆ పాత్రతోనే నెరేట్ చేయబడుతుంది. అయితే పార్ట్-2 లో కేశవ స్నేహితుడు పుష్పరాజ్ కు వెన్నుపోటు పొడిచి.. పెద్ద తలనొప్పిగా మారతాడని స్టోరీపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇందులో నిజమెంతో తెలియదు కానీ ఈ ట్విస్ట్ పార్ట్-2 లో ఆసక్తికరమైన అంశమనే అనుకోవాలి. మొదటి భాగంలో హీరోని ఎదురులేని మనిషిగా చూపించడంతో విలన్ పాత్రలు తెలిపోయాయనే కామెంట్స్ వచ్చాయి. కానీ ఇప్పుడు సెకండ్ పార్ట్ ఎలివేట్ అవ్వాలంటే పుష్పరాజ్ ను ఢీకొట్టే పాత్రలు కూడా బలంగా ఉండాల్సిన అవసరం ఉంది.సుకుమార్ సైతం మొదటి భాగంలో పాత్రలను మాత్రమే పరిచయం చేశామని.. 'పుష్ప' అసలు కథంతా సెకండ్ పార్ట్ లోనే ఉందని.. 'పుష్ప: ది రూల్' మాత్రం నెక్స్ట్ లెవల్ లో ఉంటుందని స్పష్టత ఇచ్చారు. హిందీలో అంచనాలను మించి విజయం సాధించడంతో బాలీవుడ్ మార్కెట్ ని దృష్టిలో పెట్టుకొని కథలో కొన్ని కీలక మార్పులు చేసారని టాక్.ముఖ్యగా 'పుష్ప 2' చిత్రంలో యాక్షన్ తో పాటుగా బలమైన ఎమోషన్స్ మీద సుకుమార్ ఫోకస్ పెడుతున్నారట. పుష్పరాజ్ కి తన తండ్రితో ఉండే అనుబంధాన్ని ఇందులో చూపించబోతున్నారట. అలానే 'ఊ అంటారా మావా' తరహాలోనే పుష్ప: ది రూల్ లో ఓ స్పెషల్ సాంగ్ ని ప్లాన్ చేస్తున్నారని టాక్. ఏదైతేనేం అల్లు అర్జున్ కు ఈ సినిమాతో వచ్చిన పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ని నిలబెట్టే విధంగా సుకుమార్ రెండో భాగాన్ని రెడీ చేయనున్నట్లు తెలుస్తోంది.

# పాన్ ఇండియా 'మేజర్' మళ్ళీ వాయిదా..!

ముంబై ఉగ్రవాద దాడులలో వీరమరణం పొందిన మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ స్ఫూర్తిదాయకమైన జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రం "మేజర్". వర్సటైల్ యాక్టర్ అడివి శేష్ టైటిల్ రోల్ పోషించిన ఈ చిత్రానికి శశి కిరణ్ తిక్కా దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగుతో పాటుగా హిందీ మలయాళ భాషల్లో ఈ సినిమాని రూపొందిస్తున్నారు.ఇప్పటికే పలుమార్లు వాయిదా వేయబడిన "మేజర్" చిత్రాన్ని చివరగా 2022 ఫిబ్రవరి 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే ఇప్పుడు మహమ్మారి కారణంగా పాన్ ఇండియా మూవీ విడుదలని మరోసారి పోస్ట్ పోన్ వేస్తున్నట్లు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. కొత్త రిలీజ్ డేట్ పరిస్థితులను బట్టి వీలైనంత త్వరగా అనౌన్స్ చేయబడుతుందని పేర్కొన్నారు."దేశంలోని వివిధ ప్రాంతాల్లోని ప్రస్తుత పరిస్థితులు మరియు పరిమితుల దృష్ట్యా 'మేజర్' సినిమా విడుదల వాయిదా పడింది. 'మేజర్' అనేది భారతదేశం కోసం రూపొందించబడిన చలనచిత్రం. అందుకే దేశం అంతటా పరిస్థితి మెరుగుపడినప్పుడు మాత్రమే మేము దీన్ని విడుదల చేస్తాము. అప్పటి వరకు దయచేసి మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి.. సురక్షితంగా ఉండండి" అని 'మేజర్' టీమ్ ప్రకటనలో వెల్లడించారు.కాగా "మేజర్" చిత్రాన్ని మహేష్ బాబు %+వీదీ% ఎంటర్టైన్మెంట్ మరియు %గాంయా% మూవీస్ సహకారంతో సోనీ పిక్చర్స్ ఫిల్మ్స్ ఇండియా సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఈ బయోపిక్ కు హీరో అడవి శేష్ కథ - స్క్రీన్ ప్లే అందించడం విశేషం. అబ్బూరి రవి సంభాషణలు రాయగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం సమకూర్చారు. వంశీ పచ్చిపులుసు సినిమాటోగ్రఫీ నిర్వహించారు.ఇందులో అడివి శేష్ సరసన బాలీవుడ్ బ్యూటీ సయీ మంజ్రేకర్ నటించగా.. శోభితా ధూళిపాళ - ప్రకాష్ రాజ్ - రేవతి - మురళీ శర్మ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి.




# బాలకృష్ణ రవితేజల మధ్య నిజంగానే గొడవ లేదండీ బాబూ!



'ఆహా'లో బాలకృష్ణ చేస్తున్న 'అన్‌స్టాపబుల్' టాక్ షోకి స్క్రిప్ట్ పరంగా బీవీఎస్ రవి పార్టిసిపేషన్ ఉంది. ఇంతవరకూ జరుగుతూ వచ్చిన ఈ షోకి సంబంధించిన అన్ని ఎపిసోడ్స్ పై ఆయనకి పూర్తి క్లారిటీ ఉంది. అలాగే అక్కడ స్టేజ్ పై జరుగుతూ వచ్చిన అన్ని విషయాలను ప్రత్యక్షంగా చూస్తూ వచ్చినవాడాయన. ఇటీవల 'అన్‌స్టాపబుల్' షోకి రవితేజ వచ్చిన సంగతి తెలిసిందే. బాలకృష్ణకి .. రవితేజకి మధ్య ఒక కథానాయిక కారణంగా గొడవ జరిగిందనీ అందువలన ఇద్దరి మధ్య మాటలు లేవనే ప్రచారం కొంతకాలం క్రితం జరిగింది. అదంతా పుకారు మాత్రమేనంటూ ఈ వేదిక ద్వారా ఇద్దరూ క్లారిటీ ఇచ్చారు.తాజా ఇంటర్వ్యూలో బీవీఎస్ రవి పాల్గొనగా బాలకృష్ణ – రవితేజ ఇచ్చిన క్లారిటీ తో నిజం ఎంత? అనే ప్రశ్న ఆయనకి ఎదురైంది. అందుకు బీవీఎస్ రవి స్పందిస్తూ .. "రవితేజతో నాకు 20 ఏళ్ల నుంచి పరిచయం ఉంది. రెండు రోజులకొకసారి ఆయనతో ఫోన్లో మాట్లాడుతూ ఉంటాను. అంత చనువుగా ఉండే నాకే తెలియలేదంటే అది జరగలేదని అర్థం. బాలకృష్ణగారిని రవితేజ ఈ మధ్యలో మూడు నాలుగుసార్లు కలిశాడు. ఒకసారి వజ్రోత్సవం ఫంక్షన్ కీ .. ఒకసారి ఇద్దరూ షూటింగు కోసం యూరప్ వెళుతూ ఫ్లైట్ లో కలుసుకున్నారు. చిరంజీవి గారి 60 వ బర్త్ డే ఫంక్షన్ లో మరోసారి కలిశాడు.బాలకృష్ణ – రవితేజ మధ్య గొడవజరిగినట్టు 2004 లోనో .. 2005 లోనో చెప్పుకున్నారు. కానీ చిరంజీవి గారి ఫంక్షన్లో బాలకృష్ణ .. రవితేజ కలుసుకున్నది 2015లో. ఆ ఫంక్షన్లో మేమంతా కలిసి చాలా సేపు కబుర్లు చెప్పుకున్నాము. అప్పట్లో మీరన్నట్టుగా అక్కడ గొడవ జరిగితే ఇక్కడ ఈ వాతావరణం ఉండేది కాదు. మేము రవితేజ గారిని 'ఆహా' ప్రోగ్రామ్ కి పిలవాలని అనుకున్నప్పుడు ఆ విషయం లీకైంది. ఆ కార్యక్రమానికి రవితేజ రాడనీ .. బాలకృష్ణ రానీయడనీ .. ఒకవేళ వచ్చినా ఎపిసోడ్ పొడిపొడిగా ఉంటుందని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరిగింది. కానీ నిజానికి రవితేజ ప్రస్తావన రాగానే 'రవికి నేను కాల్ చేయనా .. ఆయన నెంబర్ నా దగ్గర ఉంది?' అని బాలయ్య అన్నారు. రవితేజతో నేను ఈ ప్రోగ్రామ్ గురించి మాట్లాడాను. అప్పుడు ఆయన " నా షెడ్యూల్ చాలా టైట్ గా ఉంది. ఆదివారాలు పనిచేయకూడదని అనుకున్నాను. కానీ ఇప్పుడు పని చేయవలసి వస్తోంది" అన్నాడు. ఆయన రాకపోతే మళ్లీ అంతా వేరే రకంగా అనుకుంటారేమోనని నాకు అనిపించింది. అప్పుడు రవితేజ "బాలకృష్ణ గారు పిలిస్తే నేను తప్పకుండా రావలసిందే. అయితే ఎప్పుడు వస్తానేది నేను చెబుతాను .. ఆ అవకాశం ఇవ్వండి" అన్నాడు. అలా అనుకున్నట్టుగానే వచ్చాడు .. ఆ ఎపిసోడ్ చాలా బాగా వచ్చింది" అని చెప్పుకొచ్చాడు.

# ఆకట్టుకుంటున్న లైగర్ ఇసుక ఆర్ట్!




విజయ్ దేవరకొండ స్పోర్ట్స్ డ్రామా లైగర్, కాగా ఈ సినిమా టైటిల్ ప్రకటించినప్పటి నుంచి ప్రేక్షకుల నుండి విపరీతమైన స్పందన వస్తోంది. పైగా టీజర్ కూడా ఈ సినిమాపై అంచనాలను పెంచింది. ఇక సినిమా ప్రమోషనల్ కంటెంట్ కూడా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటుంది. కాగా సుప్రసిద్ధ సాండ్ ఆర్టిస్ట్ దశరథ్ మొహంతా ఒడిశాలో లైగర్ టైటిల్ ను ఇసుకలో ఒక ఆర్ట్ లా చెక్కాడు. అలాగే విజయ్ దేవరకొండ మరియు మైక్ టైసన్ ఫేస్ లను కూడా బాగా డిజైన్ చేశాడు. అందుకే ఈ ఆర్ట్ కి విజయ్ దేవరకొండ అభిమానుల నుంచి భారీ స్పందన వస్తోంది.ఇక ఈ చిత్రాన్ని అన్ని దక్షిణ భాషలతో పాటు హిందీలో కూడా ఒకేసారి తెరకెక్కిస్తున్నారు. లైగర్ కథలో పాన్ ఇండియా అప్పీల్ ఉందని భావించిన కరణ్ జోహార్ కూడా పూరి, ఛార్మిలతో కలిసి ఈ సినిమా నిర్మాణంలో భాగస్వామి అయ్యాడు. ఇక విజయ్ దేవరకొండ చాలా రోజుల నుంచి బాలీవుడ్ సినిమా చేయాలని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు. మరి ఈ సినిమా విజయ్ దేవరకొండకు ఎలాంటి హిట్ ను ఇస్తుందో చూడాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989